భక్తి యోగం

# మధుర భక్తి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.


Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 9042020123



" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

Acc. No: 12517
290/P37

# మధురభక్తి

## (గోదాదేవి-భక్త మీరాభాయి జీవిత చరిత్రలు)



రచయిత:

డాక్టరు ఏ. టి. శేషాచార్యులు

మూల్యము : **6-00**

ఆయుర్వేద కలానిధి — విద్యాలంకార
శ్రీమాన్ నారాయణం
శ్రీరామాచార్యులుగారు
శ్రీ హయగ్రీవ విద్యాపీఠము
ఉల్లిపాలెము - గుంటూరు జిల్లా
రేపల్లె తాలూకా

# మంగళా శాసనము

శ్రీ హయగ్రీవాయనమః

శ్రీ శేషాచార్య !

ఆయుష్మాన్ భవసౌమ్య.

శ్లో॥ వినయ భూషణ శేషసుభాషితం
విబుధచిత్త సరోజ విభాకరమ్ ,
మధురభక్త్యభిధానవి శోభితం.
జయతి పుస్తకరత్న ముదంమహత్.

విద్యావినయ విరాజితులగు, శ్రీమాన్, వినుకొండ తిరుమల శేషాచార్యులుగారిచే, విరచితమయిన, "మధురభక్తి" యను పుస్తకరత్నము-లలితలలితమై, మధురమధురమై విబుధజన హృదయాహ్లాదకరముగా నున్నది.

ఇందిరానంద కందళుడు, వందారు జనమందారుడు, ఇందీవరదళ శ్యాముడునగు, నందనందనుని సుందరపదారవిందములందు సర్వభారసమ

ర్పణముజేసి, సర్వకాల సర్వావస్థలయందు, సర్వేశ్వరుని చరణారుణ సర సీరుహములను సమర్పించుచు సంసేవించుచు, సంసారసాగరమును తరించి సాయుజ్యముక్తిని బడసిన గోదాదేవి-మీరాబాయ్. అనునారీ శిరోమణులకు సంబంధించిన చరితామృతగుళికలను, ఏకనాళావలంబి ఫలద్వయము పగిది-ఒకే యొక పుస్తకమునందిమిడ్చి, సరసవచనరచనానైపుణ్యముగల శ్రీవి.టి. శేషాచార్యులుగారు అందర కందుబాటులోనుండునటుల సులభశైలితో నాంధ్రభాషలో రచించి, ఆంధ్రభక్త మహాశయుల కందించుటకు జేసిన కృషి కొనియాదదగి యున్నది.

భగవద్భక్తి భరిత స్వాంతులగు, శ్రీ. వి. టి. శేషాచార్యులుగారు తమ మధురభక్తి అను గ్రంధమును- దయాశరథియగు దాశరధి పాదాబ్జ ములను తన హృదయ పీఠమునందు ప్రతిష్ఠించుకొని, అమందా నందాబ్ధి నోలలాడుచున్న, శ్రీరామభక్తులలో నగ్రగణ్యుడైన, సమీరకుమారుని పద సరోజముల సాన్నిధ్యమున, సాష్టాంగ నమస్క్రియా పూర్వకముగ సమ ర్పించి; "ధన్యోస్మి", 'కృతకృత్యోస్మి' అని సంతసించుటముదావహమైన విషయము. ఇటులనే భగవద్భాగవతాచార్య వైభవ ప్రబోధకములగు, శ్రీ వి. టి. యస్. గారి కృతిరత్నములన్నియు భగవదంకితము జెయబడి యున్నవి.

రచయితలగు శ్రీ ఆచార్యులవారిటులనే భగవద్భక్తిని, భాగవత వైభవమును, పారలౌకిక సౌఖ్యములను దెలియజేయునట్టి సద్గ్రంథములను రచించుటకు దగిన శక్తిసామర్థ్యములను- ఆయురారోగ్యైశ్వర్యములను, పద్మావతీ సమేతుడును, సప్తగిరీశుడునగు శ్రీ శ్రీనివాసస్వామి సర్వధా ప్రసాదించునుగాత. అని యాశించుచున్నాను.

ఇట్లు

ఇత్యనేకాశిషః

విబుధజన విధేయుడు

నా॥ శ్రీ॥ లు.

"జరుణశ్రీ" శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు, గుంటూరు.

# మాధురీ దర్శనం

" అధరం మధురం వదనం మధురం
నయనం మధురం హసితం మధురం
హృదయం మధురం గమనం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్॥

కృష్ణభక్తి సంప్రదాయ సామ్రాజ్య వల్లభులైన ఆచార్యవల్లభుల వైష్ణవవాణియిది. శ్రీ కృష్ణ ప్రభువుకు సంబంధించినది సర్వమూ మధురమే. ఆ స్వామి అధరమే కాదు; కన్నులే కాదు; చిరునవ్వులే కాదు. నడకలే కాదు; ఆయన వేణువూ పాదరేణువూ సహితం మధురములే.

గోకులమూ, బృందావనమూ, యమునా ప్రవంతీ, మంజుల లతా నికుంజాలూ అన్నీ మాధుర్య మయములే! అన్నీ మాధవ మయములే! అన్నీ శ్యామసుందర దివ్యసౌందర్య తేజోవిరాజితములే! అన్నీ నంద నందన నయనారవింద సౌందర్యకందళితములే! ఈ మాధుర్య దర్శనమే మధురభక్తికి మూలకారణం.

అనుభవజ్ఞులైన ప్రాజ్ఞులు అభివర్ణించిన నవవిధభక్తులలో అన్నిటి కంటెనూ 'ఆత్మనివేదనం' అత్యంత ప్రధానమైనది. ఈ భక్తిభావంలో భగవంతునకూ భక్తునకూ మధ్య ఏ విధమైన వ్యవధానమూ ఉండదు.

అఖండమైన అనన్యమైన ఐకాంతికమైన ఒకే ఒకే మాధుర్యభావన ప్రతి భాసిస్తుంది ఆ పారవశ్యంలో భక్తుడు మైమరచిపోయి తానే ఒక ప్రియురాలుగా, ఒక గోపికగా, ఒక రాధగా భావించుకొని కృష్ణుణ్ణి తన ప్రభువుగా – ప్రియునిగా – ఆత్మేశ్వరునిగా–సర్వస్వముగా భావించి సంభావిస్తాడు. ఎన్నెన్నో మధురానుభూతులు పొందుతాడు. అంతేకాదు; ప్రకృతిలోని ప్రతికదలికలోనూ తన ప్రేమమూర్తిని తిలకించి పులకించుతాడు. తానే ఒక మోహనవంశియై వంశీమోహనుని మధురమధుర అధరాలపై నాట్యం చేస్తాడు. అన్నమాచార్యులూ, సూరదాసూ, రసఖాన్, త్యాగరాజులవారూ మొదలైన మహాభక్తులు మధురభక్తిభరితాలైన పదాలూ కీర్తనలూ కృతులూ ఎన్నోరచించారు. ఏమయినా వీరంతా పురుషులు కావటంవల్లనేమో అంతటి మాధుర్య పారవశ్యాన్ని అందుకోలేక పోయాయి.

ఉత్తరభారతదేశంలో జన్మించిన మీరాబాయీ దక్షిణభారతభూమిలో ఆవిర్భవించిన గోదాదేవి తమ మాధుర్యమయములైన హృదయాలతో మధుర భక్తిపరిపూరితములైన కవితలతో హిందీ తమిళసాహిత్యాలను చకచ్చకితం చేశారు. తమ జీవిత సర్వస్వాన్ని తమ యిష్టదైవమైన నందనందనుని సుందర పాదారవిందాలపై అర్పించి, ఆరాదించి తరించారు. మీరా గోదాదేవుల అర్చనలో ఆర్ద్రత ఉన్నది; అనుభూతి ఉన్నది; ఆత్మార్పణం ఉన్నది; ఆనంద పారవశ్యం ఉన్నది. ఈ కవయిత్రీమణులు సహజంగా స్త్రీలు కావటంమూలాన ఆత్మార్పణ రూపమైన మధురభక్తికి ఆవశ్యకములైన సౌందర్య సౌభాగ్య సౌకుమార్యాలు స్వతస్సిద్ధముగా వీరికి సంప్రాప్తించాయి.

గోదాదేవి గోపాల కృష్ణునిపై తాను రచించిన "పాశురాల"ను భక్తపరవశురాలై కలకంఠకంఠంతో గానంచేస్తే, మీరాబాయి కాళ్ళకు

గజ్జెలు కట్టుకొని చేతిలో ఏకతార పట్టుకుని తాను వ్రాసిన పదాలు పాడుతూ తన గిరిధర గోపాలుని సన్నిధిలో నాట్యం చేసేది. ఈ యిరువురూ సరస సంగీత సాహిత్య సమ్మేళనంతో నిండిన తమ గుండెలు స్వామి ముందు కుమ్మరించి 'మధురభక్తి'కి మహిళాహృదయమే నిధానమని నిరూపించిన భక్తి చూడామణులు.

మధురభక్తికి ఆలవాలములైన ఈ యిద్దరు స్త్రీరత్నముల దివ్య చరిత్రమునూ వారి కవితా మాధుర్యమునూ ప్రకటించే ఈ ఉత్తమ గ్రంథ పేరు " మధురభక్తి " అని పెట్టటం ఏంతో మధురంగా ఉన్నది.

ఈ కృతిని రచించిన సుకృతి డాక్టర్ వి. టి. శేషాచార్యులుగారు. భక్తిరస భరితమైన ఈ కృతిని భక్తాగ్రగణ్యులైన పావని పరమపావన పాదారవిందములపై సమర్పించటం చాలా సముచితంగా ఉన్నది.

శ్రీ శేషాచార్యులుగారు ఈ గ్రంథంలో గోదాదేవిచరిత్రాన్ని సంగ్రహంగా వర్ణించి ఆమె రచించిన ముప్పది పాశురాలకు సర్వాంగసుందరమైన ఆంధ్రానువాదం చేశారు. ఈ మాత్రమే కాకుండా ఈమె వ్రాసిన "నాచ్చియార్ తిరుమొళి" లోని నూటనలుబదిమూడు "పాశురాలలో" మేల్తరములైన పదునాలుగు "తిరుమొళి"లను తెనుగులోనికి అనువదించారు. ఇంతేకాక ఆండాళ్ "ఆముక్తమాల్యద" అనే నామాంతరముగల గోదాదేవికి తండ్రిగారై, పన్నిద్దరాళ్వార్లలో "పెరియాళ్వారు"గా పేరెన్నికగన్న విష్ణుచిత్తుని జీవితచరిత్రం వ్రాయడం, వారు చెప్పిన " తిరుప్పల్లాండం" లోని పన్నెండు "పాశురము"లకు భావార్థం వ్రాయడం ప్రశంసనీయమైన విషయం.

ఇదే విధంగా మధురభక్తి భావానికి కాణాచియైన మీరాబాయి

జీవిత చరిత్రమును సంగ్రహంగా చిత్రించి, మీరా పదాలలో ముప్పది గీతాలకు సరళసుందరమైన చక్కని తాత్పర్యం వ్రాశారు,

శ్రీ ఆచార్యులవారి రచనా పద్ధతి రమణీయంగా సుమనోమనోహరంగా సరళసుందరంగా ఉన్నది. వీరి శైలి ఒడుదుడుకులు లేకుండా భావస్ఫోరకమై ముద్దులు మూటగట్టుతున్నది. చదువుతున్న కొలదీ చవులూరించుచున్నది. మళ్ళీ మళ్ళీ చదువవలెననే కుతూహలాన్ని రేకెత్తిస్తున్నది.

శేషాచార్యులుగారు చేయి తిరిగిన రచయిత. ఇంతకు పూర్వమే వీరు "శ్రీ మద్రామానుజాచార్యులు-ఆళ్వారుల జీవిత చరిత్రలు," "భగవంతుడు-భక్తిమార్గములు," "దేవాలయములు–తత్వవేత్తలు" అనే ధార్మిక గ్రంధాలు రచించారు. ఇందులో "దేవాలయములు-తత్వవేత్తలు" అనే మహాగ్రధాన్ని శ్రీ తిరుపతి తిరుమల దేవస్థానంవారు ముద్రించుటకు నిశ్చయించడం ఎంతో సంతోషకరమైన విషయం. ఈ ఉత్తమ కృతిలో దేవాలయముల నిర్మాణము, భగవత్తత్వము, భక్తుల జీవితములు, అర్చనా విధులు, భక్తులు నిర్వహించవలసిన కర్తవ్యములు, "మతము" దాని స్వరూపము, వేదముల ప్రాముఖ్యము, మతాచార్యుల జీవిత విశేషములు-వారిబోధలు మొదలైన ఎన్నో విషయాలు పొందుపరిచారు. ఈ గ్రంధం కూడా అచిరకాలంలో వెలువడటం అభినందనీయం.

ఈ విధంగా డాక్టర్ శేషాచార్యులుగారు భగవంతుణ్ణీ, భక్తినీ, భాగవతుల జీవితాలనూ, దేవాలయములనూ, అర్చనా స్వరూపములనూ క్షుణ్ణంగా అవగతం చేసుకొని ఎన్నెన్నో అమూల్యవిషయాలను తమ రచనలద్వారా పాఠకలోకానికి అందిస్తున్నందుకు వారికినా సాధువాదాలు అందిస్తున్నాను.

శ్రీ ఆచార్యులవారు "మధురభక్తి" వంటి మధురకృతులు ఇంకా రచింకాలనీ, వారు ఇతోధికంగా సంఘానికి సేవచేయాలనీ అభిలషిస్తున్నాను. తథాస్తు—

# మధుర భక్తి

కళాప్రపూర్ణ, ఆంధ్రసరస్వతి,
డా॥ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ-, రు, బాపట్ల

శ్రీమాన్ శేషాచార్యులవారిచే రచింపబడిన 'మధురభక్తి' అను వచన కావ్యమును పఠించు భాగ్యము కల్గినందుకు సంతోషించుచున్నాను.

సృష్టియందలి జీవకోటి యెక్కడినుండి ఆవిర్భవించినదో, మఱల అక్కడకు. అనగా ఆస్థానముననకే చేరుకొనవలసి యున్నది. అదియే సృష్టియొక్క పరమార్థము ! ఈ భావమునే స్పష్టముగా చెప్పవలెననుచో పరమాత్మనుండి విడివడి, భూమియందలి జీవకోటిగా జన్మనందిన, జీవాత్మ, మఱల పరమాత్మను, చేరుకొనవలసియున్నది. అనుటయే సృష్టియొక్క పరమోద్దేశము. జీవాత్మ ఇట్లు తిరిగి తన గమ్యస్థానమును చెరుకొనుటకు, మహత్తరమైన సాధన అవసరమై యున్నది.

ఈ సాధన ప్రధానముగా అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత ధర్మములుగా సాధకులచే స్వీకరింపబడియున్నది.

ఆ మూడు మార్గములలో "బ్రహ్మసత్యం, జగన్మిథ్యా" ఈ విధ

మైన పరబ్రహ్మోపాసన పరమైన జ్ఞానమార్గము అద్వైతముగను, 1) సాలోక్య, 2) సామీప్య, 3) సారూప్య, 4) సాయుజ్య రూపమైన చతుర్విధాను భవములతో భగవదను భవముగలిగి బ్రహ్మానందముతో జీవితమును తరింపజేయు భక్తిమార్గము, విశిష్టాద్వైతముగను. జ్ఞానులు, భక్తులనైన ప్రాణికోటి భగవంతుని తెలిసికొనుటకై అనేక విధములుగా సాధన చేయుచుండిరి. అభక్తి తత్త్వము కూడా.

"శ్రవణం, కీర్తనం, విష్ణోస్స్మరణం, పాదసేవనమ్ అర్చనం, వందనం, దాస్యం, సఖ్యమాత్మనివేదనమ్ అను రీతిని నవవిధభక్తులుగా భక్తకోటిచే అనుష్టింపబడి, నిరూపితమై యున్నది. అందు కడపటిదైన "ఆత్మనివేదన" భక్తినే. మధురభక్తియని అందురు.

"ఈశ్వరుని యందలి పరానురక్తియే మధురభక్తియన్నను, భావ భేదము లేదు.

అట్టి మధురభక్తి మార్గమున సాధకులై తరించిన మహాభక్తురెందరో కలరని చరిత్ర వాకొనుచున్నది. ముఖ్యముగా గోపికలు మధుర భక్తితో తరించిన మహానుభావురాండ్రు.

తాను గోపిక కాకపోయినను, లక్ష్మ్యంశముతో ఈ జగతినవతరించి తన పరమానురక్తి భావముతో తన జీవన సర్వస్వమును తన ప్రభువు ఐన శ్రీరంగనాధునియందైక్యమైన మహానుభావురాలు గోదాదేవి !

గోదాదేవి, దక్షిణ భారతదేశమునందలి మధురభావుకావేశ పరతంత్రయగు భక్తురాలైతే, మీరాబాయి ఉత్తర భారతదేశమునందు జన్మించి, బాల్యమునుండి శ్రీకృష్ణుడే తన పతిదేవుడుగా భావించి, యాతని దివ్యనామ

గాధా సంకీర్తనముతో పరవశించి, పరమాత్మునియందు లీయమైన మధురభక్తి రసపారవశ్యమునందిన మహాభక్తురాలు.

మహాభక్తురాండ్రైన ఈ మహనీయురాండ్రు భక్తి పారవశ్యముతో రచించిన సంకీర్తనములను సర్వులకు అర్థమగునట్లు సులభశైలిలో రచించి, భక్తి సంకీర్తన వచనామృతముగ ఆంధ్రమహాజనుల కాయమృతమును అందించు భాగ్యమునందిన పరమభక్తులు శ్రీ వి. టి. శేషాచార్యులుగారు !

భారతదేశము అఖండమైన, అపారమైన పరమపావనమైన జ్ఞాన, భక్తి వాఙ్మయమునకు కాణాచియైన పవిత్రదేశము !

ఐనను ఆధునిక కాలమున ఆ పవిత్ర సాహిత్యము పైపుదృష్టిసారించువారే లేక ఆ వాఙ్మయమునందలి ప్రయోజనవంతమైన సర్వలోక శుభంకరమైన పవిత్రాశయములు వెలుగులోనికిరాక, బోధపడక నేటి ప్రజానీకము మిక్కిలి దౌర్జన్య సిద్ధాంత పరమైన విధ్వంసక కార్యములను చేయుచు సంఘ విద్రోహమునకు పాల్పడుచున్నారు. అట్టి యీ దుష్కాలమున మన ప్రాచీన భారతీయ పవిత్ర సంస్కృతిని, సులభశైలిలో తెలుగు భాషలోని కనువదించుటకు దీక్షవహించి శ్రీమాన్ ఆచార్యులవారు, ఇదివఱకే భగవంతుడు –భక్తిమార్గములు, దేవాలయములు, తత్త్వవేత్తలు శ్రీమద్రామానుజ ఆళ్వారుల జీవిత చరిత్రలు మున్నగు, గ్రంథములను రచించి ఆంధ్రప్రజల కందించియున్నారు. అన్నింటికంటె శ్రేష్ఠమైన మధుర భక్తితత్త్వమున, జీవితపరమలక్ష్యమును సాధించిన, గోదాదేవి, మీరా

బాయిలయొక్క కీర్తనలను సరళమైన తెలుగు వచనములోనికనువదించిన 'ఈ మధురభక్తి' గ్రంథరచన మిక్కిలి ప్రశంసార్హమైనది.

ఈ కావ్యమున, గోదాదేవి తండ్రియైన పెరియాళ్వారు రచించి పాశురములకు, తెలుగుసేత, గోదాదేవి మార్గశిర మాసమున సృష్టిజీవులను ద్దేశించి మేలుకొల్పుగా పాడిన పాశురములు, గోదాదేవి విరహపరితప్త రాలై పాడిన 'నాయిచ్చియార్ తిరుమొళియను, భక్తురాలైన మీరాబాయి అందము, అనురాగము, ఆవేదన, ఆత్మీయత, ఆనందము, అను ఐదు విధములైన అను భావములతో పాడిన పాటలకు తెలుగు సేతయు కలవు.

భారతదేశము నందలి మహాభక్తురాండ్రైన గోదాదేవియొక్క దివ్యపాశురములకు, మీరాబాయియొక్క భక్తికీర్తనలకు ప్రపంచవాఙ్మయ మున అద్వితీయస్థానము కలదు.

అ మహాభక్తురాండ్రి ఇర్వురి రచనలను తెలుగున కనువదించి శ్రీమాన్ వి. టి. శేషాచార్యులు ధన్యులైనారు.

గోదాదేవి రచించిన పాశురములలో 18, 19, 22, 24, 25 పాశు రములలో సుప్రభాత సమయముననే—అనగా కండ్లువిప్పి మేల్కాంచగానే, దివ్యమంగళ విగ్రహుడైన శ్రీ కృష్ణ పరమాత్మని సందర్శనముచేసి తరింతీవలెనని, గోదాదేవి పడిన ఆవేదన, సర్వేశ్వరుని సర్వాత్మ తత్త్వ ముని గూర్చి భావించిన తీరు, శ్రీ కృష్ణుని యిల్లాలైన, నీళాదేవిని ఉద్దేశించి "నీళా, అందమైనచేతివ్రేళ్ళతో బంతి పట్టుకొనుచు ఆడుకొను సమయ మైనది- లేచిరావమ్మా. మేమందరము నీపతియైన శ్రియఃపతినిగానము చేయుటకు వచ్చినాము ఉత్సాహముతో తలుపు తెరువు దేవీ. లోకసంగ్రహా ర్థము మేముచేయు సంకల్పించిన ఈ వ్రతమున నీవుకూడ సహకరించి,

పుణ్యము కట్టుకో' అని నీలాదేవి వ్యాజమున గోదాదేవి జగజ్జనులనే ప్రబోధించిన తీరును ఇంత సులభరచనతో శ్రీ శేషాచార్యులవారు తెలుగు భాషలో వెలువరించిన తీరు మిక్కిలి ప్రశంసార్హమైనది.

అట్లే " మేరోతు గిరిధర గోపాల దూసరనకోయి జాకే సిరిమోర ముకుట, మేరోపతిసోయి" అనే భావముకల అనన్యభక్తితో శ్రీ కృష్ణుని అనుగ్రహముకై తపించి తపించి కోయిలవలె గానము చేసిన మీరాబాయి కీర్తనములను కూడా శ్రీమాన్ ఆచార్యులవారు చక్కగా అనువదించినారు.

అనురాగమను మకుటమునందలి మూడవగీతము, ఆత్మీయతయను భాగమునందలి మూడవగీతముయొక్క అనువాదము వరమోత్కృష్టముగా నున్నవి.

రసవత్తరము, ప్రయోజనకరము. శుభప్రదమును అయిన చక్కని రచనచేసి, తెలుగు వారికి కండ్లు తెఱపించిన, శ్రీమాన్ వి. టి. శేషాచార్యులవారి కృషి ప్రశంసార్హమేకాక సార్థకమైనదని అభినందించు చున్నాను.

వూటుకూరి లక్ష్మీకాంతమ్మ

శ్రియః పతయేనమః
శ్రీమతే విఖనసదేశికేంద్రాయనమః

# మధుర భక్తి

శ్రీమాన్ విద్వాన్ నారాయణం
రఘునాథ చక్రవర్తి భట్టాచార్యులుగారు
ఖాజీపాలెం.

రచయిత :— డా॥ వి. టి. శేషాచార్యులు

శ్రీమాన్ వి. టి. శేషాచార్యులగారి కృతులలో అత్యంత నవీన మైన "మధురభక్తి" యనునది ఒక రసమయమగు గుచ్ఛము.

గ్రంథ రచనమున శ్రీమద్రామానుజ చరిత్రను ముఖ్యముగా వివరించుచు, వారి ఆదర్శ మూర్తులగు ఆళ్వారుల జీవితమును గూడా ప్రకటించినారు. వీరి శ్రీమద్రామానుజ ఆళ్వారుల జీవిత చరిత్రలు శ్రీ తిరుమలేశునికి అంకితముజేయుట, శ్రీ శ్రీనివాసునియందు వీరి అద్వితీయ భక్తికి దిని దర్శనము. మరియొక రచన :— భగవంతుడు—భక్తిమార్గములు అను దానియందు భగవతత్త్వము, తత్సేవాసాధనమగు—భక్తి— అందలి వైవిధ్యములు చక్కగా నిరూపింపబడినవి. ఈ చిన్నిపొత్తము అభ్యుదయ కవిశేఖరుడైన, కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు ఆవిష్కరించుట- వారి మెప్పువడయుట గొప్ప విశేషము. ఈ గ్రంథమును వీరు వ్యక్తులకు అంకితమిచ్చుటగాక, శ్రీ సారస్వతనికేతనము వేటపాలెం నకే అంకితముగావించుట ముదావహము. నవీనమైన అనుసరణీయ మార్గము.

వీరి "దేవాలయములు-తత్త్వవేత్తలు" అను గ్రంథమును, శ్రీ శ్రీతిరుమల దేవస్థానమువారు తమ సంస్థద్వారా, ప్రకటించుటకు అంగీకరించుట, వారి జౌచిత్యమునకు, గ్రంథ ప్రాశస్త్యమునకు తమ కృతజ్ఞత తెలుపుకొనుటకై శ్రీ రచయితగారు సర్వహక్కులు. T. T. దేవస్థానమునకే యిచ్చి, "పద్మావతీదేవికి అంకితమిచ్చిన వీరి వినయము శీలము-త్యాగము కొనియాడదగినది.

ఈ రచయితగారి మరియొక నవీనకృతి "మధుర భక్తి". భగవన్మఖోల్లాసహేతుకమైన భక్తిమార్గములన్నిటిలో "ఆత్మసమర్పణ" మిక్కిలి మధురమైనది. ఈ మధురభక్తి యగు గ్రంథమందు, మధురభక్తి తన్మయులై జగన్మయుని యందు, తన్మయతనందిన నాయికాద్వయము ప్రకాశింప జేయబడినది ....

ప్రథమ-దక్షిణా శాచకా సచ్చంద్ర బింబము- ద్వితీయ-హిమవత్ప్రాంత పర్వత శిఖరోజ్వల రత్నము ఆహో ! ఏమి రచనా వైదగ్ధ్యము దాక్షిణాత్య, జౌత్తరాహ భావద్వయ సమ్మేళనము-

ప్రథమనాయిక గోదాదేవి యౌవనారంభంలో తనకు మనసుకలిపిన చెలికత్తెలతో కలిసి సాధకులు ప్రారంభావస్థలో సామూహిక ప్రార్థనచేసినట్లు, చెలికత్తెల నందర కూర్చుకొని శ్రీకృష్ణుని పొందుటకై శ్రీకృష్ణుడే సాధనమని వారిని మేలుకొలిపి తమతో కలిసి మెలసియుండ ప్రార్థించును ఈ సమయములో "తిరుప్పావై" (శ్రీవ్రతము) యను గ్రంథమునందు, ముప్పది పాశురములలో ఆమె భక్తిభావములు స్పష్టముగా ప్రదర్శించెను.

ఆరుఢయౌవనయై, "నాచ్చియార్ తిరుమొళి" యందు, ఉత్తుంగ తరంగితమైన, భావపరంపరను, వెలార్చి తన శ్రీకృష్ణ స్వామితో నేకమైన ఆండాళ్ తాయారు అద్భుతగాధ - భక్తలోక చిరస్మరణీయమైనది. నిశ్చల ప్రదమైనది. నిత్యమంగళకరమైనది.

ఇక ద్వితీయ నాయిక :- మీరాదేవి- భక్త మీరా భక్తి పథమున అద్వితీయురాలు సామాన్య మానవ జీవితమునందలి సంఘటనలన్నియు, యీమె జీవితమున పొడగట్టును. సహజ మధురభక్తి భావము సంసారిక - సాంఘిక - సంబంధమైన కటిక చేదురసము కలిపి- కళ్ళలము కాబోవు దుర్భరస్థితిని సహింపజాలక "మేరేతో గిరిధరగోపాల్ -దూసరాన కోఇ" అని మనసు దిటవుచేసుకొని, బృందావనమున శ్రీకృష్ణ సన్నిధికి చేరును. అచ్చోనిరాంతకమగు, నందనందుని సేవలో లీనమైపోవును. రణధీరతకై సర్వసంగపరిత్యాగముచేసిన రాణావంశాంకురము. సర్వలోక క్షేమంకరమైన భక్తి భావనకై, భగవత్ప్రాప్తికై సర్వలోక పరిత్యాగముచేసి సర్వభారతమునకు, - భారత దేశమునకేగాదు- సర్వలోకములకు అనుసరణీయమైన మధురభక్తిని ప్రదర్శించి- ఆదర్శదాయని యైనది.

1) ఆండాళ్ తాయారు తనతోటివారందరిని సహాయులుగా జేసుకొని. స్వామి అనుగ్రహానికి, అందరిని పాత్రులను చేయాలని ప్రయత్నిస్తుంది.

2) మీరాబాయి కలిసిరానివారిని వదలిపెట్టి తానుగా వజ్రధామాధీశుని చేరుతుంది.

ఇద్దరిది అచంచలమైన మధురభక్తియే ఇరువురు సంఘమును,

కాలమును లెక్కచేయక అన్యవిచారము విడిచిన శ్రీ కృష్ణైకాయత్త చిత్తలే. ఈ యిరువురిని యెన్నుకొనిన యీ రచయిత ఆద్యంత సంహార రూపముగా భారతీయ భక్తి గణము, మధురభక్తియందే మధురరసాస్వాదన చేసినట్లుగా తద్వారా తరించుటకు సులభమని యాదేశించుచున్నారు.

వీరిరచనలు ధారాశుద్ధిగలిగి ప్రతిపద భావస్ఫోరకములై, ప్రకాశించుచున్నవి. ఇంకనూ, వీరు యిటువంటి సద్విషయగాధల రచించి, కొట్టుమిట్టాడుచున్న జనానీకము నుద్ధరింతురుగాతయని యాదేశించు చున్నాను.

"చక్రవర్తి"—

## నాచే వ్రాయబడిన గ్రంధముల ముద్రణకై విరాళములిచ్చి తోడ్పడిన దాతలు

ప్రతి పేరుకు మొదట శ్రీ చివర గారు కలిపి చదువ ప్రార్థితులు.

| | | |
|---|---|---|
| 1) కీ. శే. పోలిశెట్టి సోమసుందరం<br>ఛారిటీస్ : సీతారామాంజనేయులు, గుంటూరు | .... | 558-00 |
| 2) "నారాయణ నామధేయులు" | .... | 500-00 |
| 3) పింజల వెంకటేశ్వర్లు, మద్రాసు | .... | 400-00 |
| 4) ఉమ్మిటి చిదంబరేశ్వరరావు, మద్రాసు | .... | 300-00 |
| 5) కీ. శే. పొట్టి రోశయ్యగారి కుమారుడు | | |

# ముందుమాట

గోవిందం, గోకులానందం, గోపాలం గిరిధారిణమ్.
గోలోక వాసినం వందే, గోదా మీరా ధినాయకమ్॥

సర్వేశ్వరుడైన భగవంతుడు సృష్టి, స్థితి, లయములకు కారకుడై సర్వాంతర్యామి యని, ఎ రూపములో, ఎక్కడ తలచుకుంటె ఆ రూపములో, అక్కడనే ప్రత్యక్షమై, భక్తుల కోరికలు తీరుస్తాడని, భారతీయుల విశ్వాసము. భగవత్తత్వమును గురించి, మనకు, అత్యంత ప్రామాణిక గ్రంథములైన, భాగవతము, భగవద్గీత మొదలగువానిలో విపులముగా వర్ణింపబడియున్నవి.

పురాణములలో, భగవంతుని అవతారములను గురించి, అనేక విధములుగ వర్ణింపబడియున్నను, (1) పరస్వరూపము, (2) వ్యూహ స్వరూపము, (3) విభవ స్వరూపము, (4) అంతర్యామి స్వరూపము, (5) అర్చా స్వరూపములు ముఖ్యములైనవని భగవచ్ఛాస్త్రములవల్ల తెలియుచున్నది.

ఈ అయిదు రూపములలో అర్చాస్వరూపమే అత్యంత ముఖ్యమై యున్నది. సర్వులు, సర్వకాలములలో దర్శించి, ప్రార్థించి, సేవించి, తరించుటకు, అనువైన రూపము అర్చారూపములోనున్న భగవంతుని చూచిన తరువాతనే అంతరంగములో, ఆ స్వరూపము నిలువు కొనవచ్చును. అర్చారూపమును చూడకుండ, అంతర్యామిగా భగవంతుని ప్రార్థించుట బహుదుర్లభము. "అర్చావతారస్సర్వేషాం" బాంధవో బంధువత్సలః" అను ప్రమాణము ననుసరించి ఇందు భగవంతుడు ఎట్టి తారతమ్యములు లేక సమస్త జీవులకు, బంధువై బంధువాత్సల్యము గల

వాడై యుండును". భగవంతునికి బంధువనగా భగవత్తీర్థ ప్రసాదములు, అనుదినము అనుభవించుచు, ఆశ్రయించి యుండువాడని స్ఫురించుచున్నది.

భక్తులు, భగవంతుని సేవించి, తరించుటకు శ్రవణము, కీర్తనము, స్మరణము, పాదసేవనము, అర్చనము, వందనము, దాస్యము, సఖ్యము, ఆత్మనివేదనము అను తొమ్మిది విధములైన భక్తిమార్గములు ముఖ్యమని, ఆ పరమాత్మను నిష్కాములై, నిశ్చలమైన భక్తితో ప్రార్థించిన ఆ స్వామి సన్నిధికి చేరగలమని భాగవత పురాణమువల్ల దెలియుచున్నది. పూర్వమునుండియు, పలుప్రాంతములలో వివిధ వర్ణములలో జన్మించిన మహాభక్తులు భగవంతుని గురించి, వారి మాతృభాషలో అనేక పాశురములు (గేయములు) గాన రూపములో రచించి, స్తుతించి, తరించియుండిరి. నేటికిని వారు గానముచేసిన రసవత్తరమైన కీర్తనలు బహుళవ్యాప్తిలోనుండి ప్రతివారిచే గానము చేయబడుచున్నది. వీరందరు భగవంతుని దరికిజేరి తరించుటకు భక్తిమార్గమే ముఖ్యమని బోధించి యుండిరి.

గత యుగములలో గార్గి—మైత్రేయి - శబరి -మొదలగు స్త్రీలు ప్రముఖులైన భక్తురాండ్రుగ ప్రసిద్ధివహించి యుండిరి. కలియుగములో గోదాదేవి (ఆండాళ్) మీరాబాయి—సక్కుబాయి, జనాబాయి, శ్రీ వేంకటేశ్వరుని భక్తురాలు, తరిగొండ వెంకమాంబ, మొదలగు స్త్రీలు—ఎన్నో కష్టములకోర్చి, భగవంతుని ప్రార్థించి, తరించియుండె.

నవవిధములైన భక్తిమార్గములలోగాక, మధురభక్తికి అంత్యంత ప్రాధాన్యమిచ్చి,అభక్తిమార్గముద్వారానే తరించిన గోదాదేవి మీరాభాయిల దివ్యచరిత్రలు తెలుసుకొనుటకు ప్రయత్నించెదము. "మధురభక్తి అనగా:

విషయ లోలత్వానికి, ఐహికమైన తుచ్ఛవాంఛలకు దారితీయక - సమస్త లౌకికమీ కోర్కెలను చంపుకొని, ప్రపంచములోనుండు సర్వులు స్త్రీలే! పురుషుడు అనదగినవాడు ఆ పరమాత్మయే! ఆయనే సర్వులకు ప్రభువు ఆయనే జగన్నాధుడని తలచి, తమ అంతరాత్మలలో ఇతరధ్యానలులేక, ఆ స్వరూపమునే నిలుపుకొని, మరెవ్వరు దిక్కులేరని తలచి తరించు భక్తిమార్గమే - మధురభక్తి" ఆత్మను పరమాత్మలో లీనముచేయుట.

మధురభక్తితో భగవంతుని సేవించిచి. తరించిన మహాభక్తులు పురుషులలోగూడ గలరు. అయినను, భగవంతుని-ప్రియునిగ, భర్తగ, భావించి సేవించుట స్త్రీలకుసాధ్యమయినట్లు పురుషులకు సాధ్వముకాదుకదా! గోదాదేవిభక్త మీరాబాయి—ఉభయుల జన్మభూమి-భారతదేశమే గోదాదేవి దక్షిణ భారతదేశములో జన్మించితే, మీరాబాయి, ఉత్తర భారతదేశములో జన్మించింది. వీరిద్దరిమధ్య కాలము కొన్నిశతాబ్దములు గానున్నట్లు, వెయ్యిమైళ్ళ పైగా దూరమున్నట్లు చరిత్రలవల్ల తెలియున్నది. ఉభయములు పరిపూర్ణ అవతారమైన శ్రీకృష్ణ పరమాత్మనే తమ ఆరాధ్యదైవముగా భావించి మధురభక్తికి అత్యంతప్రాముఖ్యమిచ్చిరి. అర్చారూపియైన, శ్రీమన్నారాయణుని శ్రీకృష్ణరూపములో అదివ్యమంగళ విగ్రహుని తనివిదీర చూచి, ఆపరమాత్మను, తమఅంతరాత్మలలో ప్రతిష్ఠింపజేసుకొనిరి. బయట ప్రపంచమునే మరచిరి. ఆ శ్రీపతియే తమప్రియమిత్రుడుగను, ప్రాణబంధువుగను, తలచి, అంతటిలో తృప్తివడక, తమ ప్రియునిగను, మనోహరునిగను భావించిరి. ఆ శ్రీకృష్ణ పరమాత్మరూపమును, తమ మనస్సులలో నిలుపుకొని అతనిని తప్ప ఇతరులను ప్రేమించి-ప్రార్ధించమని నిశ్చయించుకొని, ఆ శ్రీనివాసుని దివ్యచరణములే నమ్మి-ఒక్కక్షణమైనను ఆయనను విస్మరించక, ఆహారమును—నిద్రను—బాహ్య ప్రపంచ

మునే మరచి, నిరంతరము, ఆ భగవంతునే ప్రార్థించుచు, ఆపరమాత్మలో లీనమైపోయిరి.

గోదాదేవికి-లౌకిక విషయములలో ఏ మాత్రము అనుభవములేదు. శ్రీరంగనాధునిలాలించి_ప్రేమించి సునాయాసముగా స్వామిలో లీనమైనది. అష్టైశ్వర్యములతో తులతూగవలసిన రాకుమారి మీరాబాయి, ఆ స్త్రీలకు బంధువులకు, మిత్రులకు దూరమై, వారివల్ల నానాబాధలు అనుభవించి, పడరాని అష్టకష్టాలుపడి, ఎంతో ప్రయాసతో భగవంతుని సన్నిధికి చేరగలిగినది. కృతయుగములో ప్రహ్లాదుడు ఎదుర్కొనిన కష్టములు, కలియుగములో మీరాబాయి, ఎదుర్కొనిసదనిన అతిశయోక్తి గాదేమో ! ఉభయులు, వారి మాతృభాషలో, శ్రీకృష్ణపరమాత్మను బొందుటకు వందలకొలది పాటలు మధురభక్తితో మధురభావములతో రచించి గానముచేసి తరించిరి. గోదా, మీరాలకుగల మధురభక్తి సహజముగనె ప్రాప్తించి వారి నరనరాల్లో వ్యాపించింది. వీరుభయులు, శ్రీకృష్ణ పరమాత్మనే తమ ఆరాధ్య దైవముగా భావించుట:ప్రతివారికి-భక్తి, రక్తి అనురక్తి ఆసక్తి.కలిగించి, ప్రతివారి మనస్సులలో హత్తుకొని, ముక్తియొసగిన దివ్యమంగళ విగ్రహుడైన శ్రీకృష్ణలీల విశేషమనక తప్పదు. అందుకనే శ్రీకృష్ణ భగవానుని లీలామానుష విగ్రహుడని చెప్పెదరు. సకల ధర్మములను బోధించిన మహానుభావుడాయన- మధురభక్తికి ప్రాధాన్యమిచ్చి, ప్రఖ్యాతి బడసిన- గోదాదేవి-మీరాబాయి- దివ్యచరిత్రలు- వారు భక్తిభావముతో గానము జేసిన గేయములలోని మధురభావములను నాకు తెలిపినంతలో వ్రాసి- భక్తలోకమునకు అందచేద్దామనే ఆకాంక్ష-ఆవేదన నాలో ప్రవేశించి- ఈ పుస్తక రచనకు తోడ్పడినవి.

ఈ ఉభయుల, భక్తురాండ్ర పవిత్ర జీవితములుగల ఈ చిన్న

పుస్తకమును, వేటపాలెం గ్రామములో శ్రీ చెన్నకేశవస్వామివారి ఆల యమునందు- కీ॥ శే॥ పర్ణం కోటయ్యానాయుడుగారిచే ప్రతిష్ఠింపబడిన త్రిమూర్త్యాత్మక స్వరూపుడు పరమభక్తాగ్రేసరుడు స్వామిభక్త పరాయ ణుడైన శ్రీ ఆంజనేయస్వామివారి దివ్యసన్నిధిలో 15-8-80 ( భారత స్వాతంత్ర్య దినోత్సవమున అంకితమిచ్చి నా జన్మము ధన్యము గావించు కొంటిని.

ఈ పుస్తకములో ఏ విధమైన లోపములున్నను హంసనీరమును వదలి, క్షీరమునుగ్రహించినట్లు పుస్తకములోగల మంచినే తీసుకొనవలసి నదిగా సహృదయులైన- పాఠక మహాశయులకు భక్తివినయ పూర్వక ముగా విజ్ఞప్తి చేసుకొను చున్నాను.

రచయిత-

# కృతజ్ఞత

నేను వ్రాసిన పుస్తకములలో గల అంశములు సమగ్రముగా పరిశీలించి ముద్రించుటకు అనువుగానున్న విషయములేనని సలహాలిచ్చి ఆశీర్వదించి ప్రోత్సహించిన ఉ.వే. శ్రీమాన్ నారాయణం రఘునాధ చక్రవర్తి, భట్టాచార్యులుగారు, బ్రహ్మశ్రీ చావలి సత్యనారాయణ శాస్త్రిగారు శ్రీమాన్ కొాదమగళ్ళ సంపత్ కుమారాచార్యులుగారు, శ్రీమాన్ నారాయణం శ్రీరామాచార్యులుగారు, శ్రీమాన్ బృందావనం రంగాచార్యులుగారు, శ్రీమాన్ దిట్టకవి శ్రీనివాసాచార్యులుగారు శ్రీమాన్ అద్దంకి తిరుమల శ్రీనివాస తాతాచార్యుల అయ్యవార్లంగారు మధురభక్తి పుస్తకమునకు ఆశీస్సుల నందజేసిన శ్రీమాన్ నరాయణం శ్రీరామాచార్యులుగారు కోరిన వెంటనే తమ అమూల్యాభి ప్రాయములిచ్చిన పూజ్యులు, సహృదయులు అయిన శ్రీమాన్ నారాయణం రఘునాధ చక్రవర్తి భట్టాచార్యులుగారు, కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు, కళా ప్రపూర్ణ, ఆంధ్ర సరస్వతి డా॥ శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మగారు.

నా అనారోగ్య పరిస్థితులలో శారీరకముగాను, ఆర్థికముగాను, సోదర వాత్సల్యముతో అనేక సందర్భములలో సహాయము జేసి తోడ్పడిప, శ్రీయుతులు, Dr. B.V. ప్రసాదరావు, B. కోటాచార్యులు, బందా మల్లిఖార్జున ప్రసాద్, K. జ్వాలానరసింహం, D. అంజనేయశర్మ, G. నారాయణాచార్యులుగార్లు "దేవాలయములు – తత్త్వవేత్తలు" అను పుస్తకమును T.T.D. వారికి పంపగా వారు ఆ పుస్తకమును పరిశీలించి, ముద్రించి, ప్రకటించుటకు సమ్మతించి వారి ఆమోదము తెలిపినందులకు, శ్రీయుత T.T.D. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారైప

P.V.R.K. ప్రసాద్, I.A.S. గారికి దీనికి సంబంధించిన తదితర అధికార వర్గమునకు "భగవంతుడు-భక్తిమార్గములు, "మధురభక్తి" అను రెండు పుస్తకములు ముద్రించుటకు విరాళములు సేకరించుటలో, వారి స్వంతకార్యములుగూడ మానుకొని ఎంతో వ్యయప్రయాసలకోర్చి నాయందు అభిమానముంచి మానవసేవే మాధవసేవగా భావించిన హృదయముతో తోడ్పడి సహాయపడిన గుంటూరు వాస్తవ్యులు శ్రీయుతులు తుమ్మపూడి శ్రీరాములు, శ్రీ పత్తి సూర్యనారాయణ వేటపాలెం గ్రామ కాపురస్థులు చి॥ ఊటుకూరు శ్రీనివాస గుప్త గార్లు, పుస్తకముల ముద్రణకు, ఎంతో ఔదార్యముతో విరాళములిచ్చి సహాయమందజేసిన విశాలహృదయులైన దాతలకు, నాకు గొంతులో Cancer వ్యాధి సంభవించినప్పుడు మద్రాస్‌లో, ఉచిత నివాససౌకర్యములు కల్పించి రక్తదానమునిచ్చి, అనేక విధములుగ తోడ్పడి సహాయమందజేసిన శ్రీయుతులు గుత్తి భావనారాయణ వారి కుమారులు, పింజల యల్లమంద, తడవర్తి రంగనాయకమ్మ, గొల్లపూడి వెంకట సుబ్బారావు గారలు, నేను వ్రాసిన భగవంతుడు – భక్తిమార్గములు. మధురభక్తి అను రెండు పుస్తకములు. సర్వాంగ సుందరముగ ముద్రించి, సకాలములో అందజేసిన "శిరీష ఆర్టు ప్రింటర్సు ప్రొప్రయిటర్ సుధాకర్‌గారికి, తదితర సిబ్బందికి ఈ రోజువరకు, సహాయ మందజేయుచున్న ఎందరో మహానుభావులకు అందరికీ నా వందనములు.

బుధజన విధేయుడు.

ఎ. టి. శేషాచార్యులు

—: నమస్తే :—

# "పెరియాళ్వారు" (విష్ణుచిత్త) జీవితచరిత్రము

శ్రీగోదాదేవి చరిత్ర తెలుసుకొనబోయేముందు. ఆమె తండ్రియైన పెరియాళ్వారు చరిత్ర. వారిభక్తితత్వము, వారువ్రాసిన "తిరుప్పల్లాణ్డు" ప్రాధాన్యమును తెలుసుకొనుట చాలా ముఖ్యమైయున్నందున సంగ్రహముగ వ్రాసితిని.

భక్తిమార్గమే ముక్తికి ప్రధానమైన మార్గము. భగవంతుని అన్ని వేళలందు ప్రేమించుటయే భక్తి. సత్వరజస్తమో గుణములలో ప్రధాన మైనది సత్వగుణమే. సత్వగుణము గలిగిన శ్రీ మహావిష్ణువే మోక్షమిచ్చు వాడని, శ్రుతి, స్మృత్యాదులు చెప్పుచున్నవి. శ్రీమన్నారాయణుడే పరమ పురుషుడు.

శ్రీవిల్లిపుత్తూరునందు పెరియాళ్వారను (విష్ణుచిత్తుడు) మహా భక్తుడుగలడు. పాంఢ్యదేశమును వల్లభరాయుడను రాజు పాలించుచుండెను. ఆరాజు, పరతత్త్వ నిర్ణయమునకై పండితసభలో బ్రహ్మవిద్యాశుల్కము కట్టెను. విష్ణుచిత్తుడు గురుముఖముగ విద్యనభ్యసింపక పోయినను. భగవంతుని కటాక్షమునకు పాత్రుడై విష్ణువే పరతత్త్వమని నిర్ణయముజేసి సునాయాసముగ ఆ విద్యాశుల్కమును గెలుచుకొనెను. ఆ పాండ్య రాజ్య సభలో పరతత్త్వ నిర్ణయముచేయు సందర్భమున శ్రీమన్నారాయణ పారమ్యమును స్థాపించి తన ఔన్నత్యమును నిలిపిన యాభక్త మహా శయుని అనుగ్రహించుటకై, గరుడవాహనారూఢుడై శ్రీమహావిష్ణువు ప్రత్యక్షమాయెను. అప్పుడు పెరియాళ్వారుకు గలిగిన బ్రహ్మానంద పార వశ్యము చెప్పనలవి గాకుండెను. అప్పుడు పెరియాళ్వారు స్వామికి నమస్కరించి. ప్రస్తుతించుటకు బదులుగా, ఆ అప్రాకృత దివ్యమంగళ

లావణ్యమూర్తికి మానవులదృష్టి దోషమెక్కడ తగులునోయను భయాందోళనలతో స్వామి జయమగుగాతయని ఆశీర్వదించిరి. దీనినే మంగళాశాసన మందురు. ఈ మంగళాశాసనమును, "తిరుప్పల్లాణ్డు" అనుపేరున పన్రెండు పాశురములతో గూడిన, దివ్యప్రబంధము. సంస్కృతవేదమును ప్రణవముతో ప్రారంభించునటుల, ద్రావిడవైష్ణవులు. ద్రవిడవేదమును "తిరుప్పల్లాణ్డు"తో ప్రారంభించుచుందురు. పెరియాళ్వారు తనకుమార్తె యగు. ఆండాళ్ (గోదాదేవి) శ్రీరంగనాథుని వలచి వివాహము జేసుకొన్నందున పెరియాళ్వారు. శ్రీరంగనాథునకు సాక్షాత్ మామగారయ్యెను. అందువలననే ఈ యాళ్వారు పెరియాళ్వారని ఆళ్వారులందరిలో గొప్పవాడని ప్రఖ్యాతిజడసిరి.

## "తిరుప్పల్లాణ్డు" (సంగ్రహముగ)
## పెరియాళ్వారుచే చెప్పబడెను.

1-వ పాశురము :— ఓ పరమాత్మా ! సమస్త దివ్యాభరణభూషితుడవైన మాకుల స్వామి, దుర్యోధనాదులను చాణూరముష్టికాదిమల్లురను సునాయాసముగ దునుమాడిన మహాపరాక్రమశాలివైన నీకు సర్వకాలములయందు మంగళమగుగాక.

2-వ పాశురము :— ఓ పరమాత్మా ! నీ వక్షస్థలమున కుడివైపున జగన్మోహనాకారమై నిత్య యౌవనముతో విరాజిల్లు శ్రీదేవికి, శత్రువులకు భయంకరమై, నీ కుడిచేతిలో వెలుగుచున్న సుదర్శన చక్రాయుధమునకు, రాక్షసులతో యుద్ధముచేయునప్పుడు, దిక్కులు పిక్కటిల్లగా రాక్షసుల గుండెలు ముక్కలగునట్లు భయంకర శబ్దమిచ్చే పాంచజన్యమునకు నీ యొక్క దివ్యమంగళ విగ్రహమునకు జయమగుగాక. మన

మిద్దరమును జన్మజన్మాంతరములవరకు నిత్యముగ నుండవలెనని ప్రార్థిస్తున్నాను.

3-వ పాశురము :— భగవంతుని కల్యాణోత్సవము ప్రారంభము చేయబోయేముందు అంకురార్పణకు పుట్టమట్టిని తీసుకొని వస్తాము రండని పెరియాళ్వారు ప్రజల నుద్దేశించి అడిగెను. భగవంతుని కైంకర్యము చేయ నుత్సాహవంతులైన ప్రజలందరు ఈ ఉత్సవములో పాల్గొన వచ్చును. ఈ ఉత్సవములో ఏలాంటి ప్రయోజన మాశింపనివారు మాత్రమే పాల్గొనవచ్చును. ఈ ఉత్సవ నిర్వహణలో ప్రయోజన మాశించినవారికి స్థానముండదు. మిమ్ముల నందరిని పరమానందముతో ఆహ్వానించుచున్నాను. రాక్షసులకు మూలమై వారి సంతతి అభివృద్ధి చెందుచున్న లంకాపట్టణమును సమూలముగ నాశనము జేసిన శ్రీరామ చంద్రమూర్తికి మంగళాశాసనము చేయుదము రండని అడిగిరి.

4-వ పాశురము :— ఓ! మహాజనులారా! మీరు మోక్షమును పొందుటకు ఉత్సాహముపడుచున్న యెడల, దేహమును వదలిపెట్టక ముందే, మా గోష్ఠిలోచేరి, నారాయణ మంత్రము నుచ్చరించుటకు త్వరగా రావలసినదిగా కోరుచున్నాను. నారాయణ అష్టాక్షరీ మంత్ర మహిమను వర్ణింపనలవిగాదు. ఐహికమునకు, పారలౌకికమునకు సమస్త ఐశ్వర్యములను బొందుటకు నీ మహామంత్రము వారి వారి కోర్కెలు తీర్చును. ఈ మంత్రము భక్తిశ్రద్ధలతో జపించువారి యెదుట భగవంతుడే ప్రత్యక్షమగునట్లు జేయును. సమస్త కష్టములు తీరునని ఈ మంత్రముయొక్క మహిమ చెప్పబడియున్నది, మీ అభిమానము వదులుకొనుడు. మా అందరితో కలసి స్వామికి మంగళము పాడి ధన్యులు కండు.

5-వ పాశురము :— సమస్త లోకములను రక్షించే ప్రభువైన

ఆ సర్వేశ్వరుడు రావణాది దుష్టరాక్షసులను సంహరించి లోకోద్ధరణ చేసినాడు. అట్టి ఆ మహానాయకుడైన ఆ పరమాత్మను కొలుచుటకు మాతో చేరుటకు రండి. ఆ భగవానునిపై మనసునుంచి, వాని నామమును నోరార కీర్తించండి. సహస్ర నామములతో భక్తితో కీర్తించిన వారికి సర్వసంపదలు, సకల శ్రేయములు గలుగును. మన మందరము కలసి ఆ స్వామి దివ్యచరణ పద్మములను సేవించెదము. మనందరిని కాపాడే ఆ భగవానునికి మంగళమగుగాక.

6-వ పాశురము :— ప్రళయ భీకర నరసింహ రూపమున సాయంసంధ్యాసమయమున ఆవిర్భవించి, తనకు పరమ శత్రువయిన హిరణ్యకశిపుని క్రూరముగ వధించిన దేవుడైన ఆ శ్రీహరిని, ఏడు తరములనుండి, మా తండ్రి తాత ముత్తాతలందరు వంశపరంపరగా ప్రతిఫలాపేక్ష లేక దాస్యభక్తితో సేవచేయుచున్నారు. ఓ మహాభక్తులారా ; ప్రయోజన మాశింపక శ్రీమన్నారాయణునికి పల్లాండు (మంగళమగుగాక) పాడుదము రండని పిలుచుచుండెను.

7-వ పాశురము :— ఓ వైకుంఠవాసా ! శ్రీమన్నారాయణా ! నీవు ధరించు సుదర్శన చక్రము గుండ్రముగా నుండును. సూర్యచంద్రాగ్నులను మించే ఎఱ్ఱని కాంతితో ప్రకాశించుచున్నది, అట్టి చక్రముయొక్క చిహ్నమును మా భుజమున ధరించుకొని మా వంశము వారందరము నీకు దాస్యము చేయుచున్నాము. కుటిల పద్ధతితో యుద్ధము చేయ సంకల్పించిన బాణాసురుని ఆ చక్రముతోనే నీవు వధించినావు. అట్టి స్వామికి జయమగుగాక అని పాడుచుందుము.

8-వ పాశురము :— ఓ పరమాత్మా ! నిత్యము నేతితో చేయబడిన ప్రసాదమును భుజించి సుగంధపరిమళములతో కలిపిన తాంబూల

మును సేవించి, కంఠమున దివ్య మణులచే పొదగబడి అలంకారము నిచ్చు హారములను, చెవులకు మకర కుండలములను, శరీరమునకు చందనమును ధరించిన ఓ స్వామీ! అల్పుడనగు నన్ను అనుగ్రహించి సర్వ సుఖములనిచ్చి కాపాడుచున్నావు గదా! గరుడధ్వజుడవగు నిన్ను నిండు హృదయముతో మంగళాశాసనము చేయుటతప్ప నేనేమి చేయ గలను అని భగవంతుని ప్రార్థించును.

9-వ పాశురము :— ఓ సర్వేశ్వరా! దేవాదిదేవా! నీవు కట్టి వదలిన పీతాంబరమును, మేము కట్టుకొనెదము. మీరు భుజింపగా మిగిలిన అన్నము (శేషాన్నము)నే భుజింతుము. మీరు ధరించి వదలివేసిన తులసి మాలలనే మేము తీసుకొందుము. శ్రవణానక్షత్రోత్సవ సందర్భమున పడగలువిప్పిన యాదిశేషునిపై పరుండియున్న శ్రియఃపతికి దృష్టితగలకుండ మంగళాశాసనము పాడుటయే మా ముఖ్యకర్తవ్యము. అంతకుమించి మాకేమి కావలయునని పెరియాళ్వారు ప్రార్థించును.

10-వ పాశురము :— సర్వశేషియు, (సమస్తప్రాణులు తన యందుండియు, వాటికంటెను భిన్నుడైనవాడు) నారాయణుడవు అగు నీకే సర్వసపర్యలు చేయవలెనని మీకు వ్రాసనము చేసియుంటిమి. ఆనాటి నుండియు, "మేము" "మాది" యనునది ఏమియు నుంచుకొనక సర్వము మీకే సమర్పించితి మిగదాస్వామీ! రోహిణీ నక్షత్రమున ఉత్తరపుఘడియలో జన్మించి కంస నరకాది రాక్షసులందరిని సంహరించి ధర్మమును కాపాడి రక్షించిన ధర్మమూర్తివి. కాళిందీనదిలో అయిదుపడగలు గల సర్పము యొక్క శిరస్సుమీద దివ్యనాట్యముజేసి దునిమాడినావు. సర్వజగములను రక్షించే జగన్నాథా నీకు మంగళమగుగాక!

11-వ పాశురము :— నీ దివ్యసుందర విగ్రహమునుజూచి స్త్రీలేగాక పురుషులుగూడ ఆకర్షింపబడిరి. నాకు గల యహంకారాది

దోషములను పోగొట్టుము దేహము ఆత్మ బుద్ధ్యాది వివాదములలో ప్రాజ్ఞానివారి నఖజరిపిన శెల్వనంబియను భక్తునివరెనే, నీకు అనాదికాలము నుండి సేవచేయుచున్నవాడనే గదా! దివ్యమోహనాకారుడవైన ఓ శ్రీపతీ! అష్టాక్షరిమంత్రము మొదలగువానితో విలక్షణము గల నీకు మంగళము పాడగల శక్తి, వాక్కు నాకనుగ్రహింపుము. నీకు జయమగుగాక.

12-వ పాశురము :— పవిత్రమైనవానిలో భగవానుడే అతి పవిత్రుడు. మంగళములకెల్ల మంగళము ఆయనయే—శుభములలోకెల్ల శుభము ఆయనయే. దేవతలకందరకు దైవతమ స్వామియే, సర్వభూతజాలమునకును తండ్రియే యాతడు. అని వ్యాసమహర్షి చెప్పెను. పవిత్రములలోకెల్ల పవిత్రము ఆ నారాయణుడే గదా! అట్టి శ్రీమన్నారాయణునికి సర్వ మంగళములు కలుగవలెనని విష్ణుచిత్తులు ప్రార్థించెను.

“ఓం నమో నారాయణాయ” అను నారాయణ అష్టాక్షరీ మహా మంత్రమహిమను గూర్చి కులశేఖర ఆళ్వారులవారు ఈవిధముగా చెప్పిరి.

సంసార సముద్రమున మునిగి దారితెన్నులు తెలుసుకొనలేనివారు తరింపనిశ్చయించినచో, ప్రణవముతో గూడిన “నారాయణ” మంత్రమును పడవగెక్కి దానిని నమ్ముకొని మొదతెగక జపించువారు సుఖముగ అవతలదరికి చేరుకొనగలరని బోధించెను.

# గోదాదేవి (ఆండాళ్) చరిత్ర

(1) ఆముక్తమాల్యద, విష్ణుచిత్తాత్మజ, గోదాదేవి మొదలైనవి సంస్కృత నామములు.

(2) ఆండాళ్, కోదై, శూడికొడుత్తాల్ (ధరించిన పుష్పమాలికలు రంగనాధునికి సమర్పించునది) పాడికొడుత్తాల్ (తాను కట్టిన పాటలు పాడి సమర్పించునది) అనునవి తమిళ నామములు.

శ్లో॥ లక్ష్మ్యంశాల్లోకరక్షార్థం, గోదాభూమ్యా స్తతోఽజని
(ప్రపన్నామృతము)

లోకరక్షణముకై గోదాదేవి లక్ష్మ్యంశమున భూగర్భమునుండి అవతరించెను. ఈమె కలియుగము 98వ సంవత్సరము, నళ సంవత్సరము కర్కాటక (ఆషాఢ) మాసము, శుక్లపక్షచవితి, పుబ్బనక్షత్రము, మంగళవారము రోజున శ్రీ మహావిష్ణువునకు పరమ ప్రియమైన తులసీవనమున లోకవిలక్షణయై, లక్ష్మిదేవి అవతరించెను.

ఈమె తండ్రి పేరు పెరియాళ్వారు. ఆళ్వారు లందరిలో పెద్దవారుగా గుర్తింపబడి, ప్రఖ్యాతిగాంచి యుండుటచే పెరియాళ్వారని పిలువబడిరి. ద్రవిడ దేశమున శ్రీవిల్లి పుత్తూరున దు గోదాదేవి జన్మించెను. ఆమె అక్కడ జన్మించినందుననే శ్రీవిల్లి పుత్తూరు ప్రసిద్ధి గాంచినది.

ఒకప్పుడు లక్ష్మిదేవి శ్రీ మహావిష్ణువును తమకు ఏ కైంకర్యము చేసిన ప్రీతి యని అడుగగ, పుష్ప కైంకర్యము నాకు ప్రీతి యని స్వామి



గోదాదేవి (ఆండాళ్)

ఆనందించెను. ఆ మాలను స్వామికి బంపెను. భగవంతుడు ఆ మాలను ఆనందముతో ధరించెను. అదే విధముగ నిత్యము తనతలలో ధరించిన పూలమాలలనే పంపుచుండెను. ఒకనాడామె పంపిన పుష్పమాలలో వెంట్రుక యొకటికనపడెను. వెంటనే స్వామివారి అర్చకస్వాములు, పెరి యాళ్వారుని దీనికి కారణమేమని ఆగ్రహముతో అడిగిరి. పాపము పెరి యాళ్వారుకు ఈసంగతి తెలియక, ఖిన్నుడాయెను. ఒకనాడు పెరియాళ్వారు ఆండాళ్ చేయనున్న పనినిచూచి, నీవు ధరించిన పుష్పమాలలు స్వామి ధరించగూడదు. మహాపాపమని చెప్పెను.

ఆనాడు ఆమె పంపవలసిన పుష్పమాలలు రాకపోవుటకు కారణము స్వామి యెఱింగినవాడై, అంతయు గ్రహించి, పెరియాళ్వారునకు కలలో కనపడి నీకుమార్తె ధరించిన పుష్పమాలలు నేను ధరించనిదే, నాకు నిద్ర పట్టదనియు, అవినాకు ఎంతయో ప్రీతియని చెప్పెను.

మరుసటి దినమున పెరియాళ్వారు. తనకు స్వామికలలో కనపడి చెప్పిన సంగతియంతయు వివరముగ అర్చకస్వాములకు తనకూతురునకు చెప్పెను. అర్చకస్వాములు జరిగినదంతయు విని మిక్కిలి సంతసించిరి. యథాప్రకారముగ గోదాదేవి ధరించి యొసంగిన మాలలనే స్వామికి సమర్పించుచుండిరి.

ఒకనాడు పెరియాళ్వారు కూతురైన గోదాదేవితో అమ్మా! నీకు వివాహము చేయవలసిన తరుణము వచ్చినది. ఎవరిని పెండ్లియాడెదవో చెప్పుమని అడుగగా! అందులకామె నేను శ్రియఃపతినే వివాహమాడుదునని చెప్పెను. అప్పుడు పెరియాళ్వారు భగవంతుడు అనేక నామరూపములతో నున్నాడు. వారిలోనేస్వామిని నీవు వివాహమాడెదవో చెప్పుమని అడుగగా! శ్రీరంగమునందు గల రంగనాధుని గుణగణములను, సౌందర్యమును విని, ఆ స్వామియందే తన మనస్సు లగ్నమయినదని చెప్పెను.

పెరియాళ్వారు అత్యంతభక్తితో దివ్యక్షేత్రములందు గల అర్చామూర్తులను స్మరించగా ఆయా రూపములతో వారు ప్రత్యక్షమైరి. వెంటనే గోదాదేవి శ్రీరంగనాథునియందు మనస్సుగలదై స్వామివారి సౌందర్యమును చూచి మెచ్చుకొని మనసారా ప్రేమించి వారినే వివాహము జేసుకొని వారియందు లీనమాయెను.

ఈమె రెండు గ్రంధములను వ్రాసెను. (1) తిరుప్పావై (2) నాచ్చియార్ తిరుమొళి" ఈ రెండు గ్రంధములు దక్షిణ భారతదేశములో ప్రాముఖ్యము వహించి సమస్త జనులచే గానము చేయబడుచున్నవి. ముఖ్యంగా "తిరుప్పావైకు" విశేష ప్రాముఖ్యము గలదు.

"మాసానాం మార్గశీర్షోఽహమ్" పరమాత్మను ఉపాసించుటకు, మార్గశిరమాసము ఉత్తమమైనదనియు, విశేషఫలము నిచ్చుననియు, తలచినందుననె. ఆండాళ్ మార్గశిరమాసమునందే వ్రతమునాచరింప మొదలు పెట్టెను. ఈ వ్రతమును కాత్యాయనీ వ్రతమందురు. ఈ మాసములోనే ధనుర్మాసము ప్రారంభమగును. ఈ ధనుర్మాసము వ్రతమాచరించుట చాలా ముఖ్యమని ఆమె తెలుసుకొనెను.

శ్రీమన్నారాయణుని కటాక్షము వలన పాపములు దొలగి పుణ్యము ప్రాప్తించునని శాస్త్రములు చెలుపుచున్నవి. ఈ మార్గశిరమాసమునే తమిళులు, మార్గళిమాసమందురు. శ్రీ గోదాదేవి తమిళ దేశములో జన్మించినందున మార్గళిమాసము మొదటి దినమునుండి, మాసాంతము వరకు ముప్పది పాశురములు, దీక్షతో నిశ్చలభక్తితో గానముచేసి, శ్రీరంగనాధుని గురించి వ్రతముజేసెను. ఆండాళ్ తన మనోరధ సిద్ధికై తనను గోపికగా వర్ణించుకొంటు, శ్రీవిల్లిపుత్తూరు వ్రేపల్లెగాను, దైవసన్నిధి నందగోపాలుని గృహముగాను, అందు పవళించియున్న శ్రీరంగనాథుని శ్రీకృష్ణ పరమాత్మగానుభావిస్తూ, శ్రీకృష్ణ పరమాత్మను స్మరిస్తుంది.

ధరించుట నిషేధింతుము. పెద్దలుచేయు పనులను మాత్రమే చేయుదుము. అబద్ధపు మాటలు చెప్పము.

పెద్దలను గొప్పగా పూజించి కైంకర్యము చేయుటయు యాచకులకు శక్తికొలది దానముచేయుట మా కర్తవ్యము. శ్రీమన్నారాయణుడు వైకుంఠములో నుండినచో, భూలోకములో నివసించు భక్తుల మొఱలు, వినబడవని తలచి పాలకడలిలో, శేషతల్పమున యోగనిద్రలోనుండి ఎల్లప్పుడు భక్తుల రక్షణ విషయమై ఆలోచించు చుండును. క్షీరసాగరము గూడ భక్తులకు అందుబాటులోలేదని ఆ భగవంతుడే మధురాపురిలో శ్రీకృష్ణుడుగా నవతరించెనని గోదాదేవి గోపికలతో చెప్పెను.

3-వ పాశురము :— బలిచక్రవర్తి మహాబలవంతుడు. కీర్తి వంతుడు. సత్యసంధుడు. మహాదాత, శ్రీమన్నారాయణుడు కపటబ్రాహ్మణ వేషమున వామనావతారమెత్తి బలిచక్రవర్తిని మూడడుగుల భూమిని దాన మిమ్మని అడిగెను. దానికి సమ్మతించి బలిచక్రవర్తి వామనుని హస్తమున నీరు వదలినాడు వెంటనే వామనుడు విజృంభించి త్రివిక్రమావతారము దాల్చి, రెండడుగులతో నాక్రమించి బలిచక్రవర్తి శిరస్సుమీద తన మూడవ అడుగునుబెట్టి పాతాళలోకమునకు అణగద్రొక్కెను. ఆ పురుషోత్తముని నామములు పాడుకొనుచు, జలకములాడి వ్రతమాచరించినచో దేశములో సకాలములో వర్షములు కురిసి: పైరులు సమృద్ధిగా పెరిగి దేశము సస్య శ్యామలముగా నుండును. వికసించిన కలువపూలయందు తుమ్మెదలు నిద్రించుచుండును. గోవులుబలిసి పాలు సమృద్ధిగా నిచ్చును. ఆ పాలతో కుండలు నిండిపోవుచుండును. ఉదయకాలమందు త్రివిక్రమావతారమును స్తుతించిన దేశము సుభిక్షమై, సిరిసంపదలతో నిత్యకల్యాణము పచ్చ తోరణముగా వర్ధిల్లును.

4-వ పాశురము :— శ్రీగోదాదేవి తాను చేయుచున్న వ్రతమునకు

6-వ పాశురము :— గోదాదేవి తన చెలికత్తెలతో వెళ్ళి నిద్రపోవుచున్న గోపికలను వ్రతమాచరించుటకు నిద్రనుండి లేపుతుంది. ఓ గోపికలారా! పక్షిసంహతులు ఆకసమంతటను వ్యాపించుచున్నవి. శ్రీ మహావిష్ణువుయొక్క సన్నిధియందు పాంచజన్యధ్వని వినిపించుట లేదా? మన మనోనాథుడయిన ఆ శ్రీకృష్ణ పరమాత్మ ఎవరను కున్నారు? కంసుని పనుపున తనను చంపనేతించిన పూతన చనుబాలలో నున్న విషమును నారగించి, వధించినాడు. తన కపకారము చేయుటకు శకట రూపమున వచ్చిన రాక్షసుని చిన్నతనములోనే ఒక్క కాలిదెబ్బతో నేలకూల్చివేసినాడు. మన మనోహరుడే గదా! జగత్తునంతయు, రక్షించవలయుననే చింతతో పాలకడలిలో శేషశయనుడై యోగనిద్రలో నున్న జగత్కారణుడైన, నా శ్రీనాథుని మహర్షులు, యోగులు హృదయములో నుంచుకొనుదురు. భక్తులెల్లరు తెల్లవారుజామున నిద్రలేచి హరిహరీ! హరిహరీ! యని ప్రార్థించే ప్రార్థనలు మమ్మానందింపపరచు చున్నవి. మాతోపాటు ఆ పరమానందమును పంచుకొనుటకు నిదుర లేవండమ్మా! అని నిద్ర లేపుతుంది.

7-వ పాశురము :— అండాళ్ మార్గశీ మాసములో తను చేయు చున్న వ్రతములో పాల్గొనుచున్న గోపికలను వెంటబెట్టుకొని, నిద్ర లేవకుండ ముసుగు బెట్టుకొని నిద్రించుచున్న యొక గోపిక యింటికి వెళ్ళి నిద్రలేపుటకు ప్రయత్నించును. తెల్లవారుచున్నను నిద్రలేవక ఇంకా పడుకొని యున్నావా? భరద్వాజ పక్షులు, తమ ఆడపక్షులతో కలసి నలుప్రక్కలకు ఎగిరిపోవుచున్న సమయములో అవి అరచెడు ధ్వనులు నీ చెవినబడుటలేదా? సువాసన గొట్టుచున్న పెంట్రుకలు గల సౌభాగ్యవతుల మెడలోని ఆభరణములు గల్లుగల్లుమని మ్రోగుచున్న శబ్దము, కవ్వములతో పెరుగు చిలుకుచున్న మోతగూడ వినబడుట లేదా? బ్రహ్మ, రుద్రాదులు గొలుచు శ్రీకృష్ణ పరమాత్మ కళ్యాణ

గుణములను గురించి మేము పెద్దగా పాడుచున్న పాటలుగూడ వినబడుట లేదా ? నీ వింకను గురకపెట్టి నిద్రపోవుచున్నా వేవమ్మా ? అని ఆ గోపికను నిద్రలేపుటకు ప్రయత్నిస్తుంది. మేము ఇన్ని మాటలన్నందుకు అభిమానము తెచ్చుకొని, తలుపుతీసి, పవిత్రమయిన మా వ్రతకార్యములో పాల్గొందువుగాని రావమ్మా ! వీరు నిజముగ ఆ గోపిక నిద్రపోతున్నదని తలచిరి. కాని ఆ గోపిక నిద్రపోక, కృష్ణ నామస్మరణ చేయుటలో నిమగ్నురాలై యున్నది. ఆ పరమాత్మను తన హృదయములో నిలుపుటకు ప్రయత్నించుచున్నది.

8-వ పాశురము :— ఈ వ్రతములో పాల్గొనుటకు మరియొక గోపికను నిద్రలేపుటకు ప్రయత్నించుచున్నది. తూర్పు తెల్లవారినది. మంచుతో తడిసిన గడ్డి మేయుటకు గేదెలు ఇళ్లు వదలి పోవుచున్నవి. మాతో స్నానమాడుటకు మిగిలిన పిల్లలనుగూడ, పోనీయకుండ నిన్ను కలుపుకొని పోవుటకు, మే మందరము నీ వద్దకు వచ్చినాము. నీవు గూడ కృష్ణనామమే అమృతముగా సేవించుటకు కతూహలపడేదానివి. రాక్షసుని నోటిని రెండుగా చీల్చినవాడును, తన్ను చంపుటకు కంసుని పనుపున వచ్చిన చాణూర ముష్టికులను, మల్లురను, హతమార్చిన వాడైన శ్రీకృష్ణ పరమాత్మను మన మందరము కలసి స్తుతించుచు పోయి సేవించెదము. అప్పుడు ఆ స్వామి మనయందు దయచూపగలడు. త్వరగా నిద్ర లేవమ్మా అని నిద్రలేపుతుంది.

9-వ పాశురము :— ధగధగమని మెరియుచున్న దివ్య భవనములో మరియొక గోపిక నిద్రించుచుండెను. ఆండాళ్ ఆ గోపికను నిద్రలేపుటకు అక్కడికి పోయెను ఎంతసేపటికి నిద్రలేవక పోయేటప్పటికి, మేనమామ కూతురు వరుసతో పిలచి, అగరుధూపముయొక్క సువాసనచే నీ శరీరమే నిన్ను మరచినట్లున్నది. ఎంత లేపినను లేవలేదు.

తలుపు గడియగూడ తీయలేదు. ఆమె తల్లిని అత్తా! అని సంబోధించి మీ అమ్మాయి ఎంతసేపటికి తలుపు తీయదు. మీ పిల్ల మూగదా! చెవిటిదా ? ఏమైన అలసిపోయినదా? ఎవరేమైన మంత్రము పెట్టినారా? అని అడిగెను. అప్పుడు ఆ గోపిక తల్లి మీ రందరు కృష్ణనామ ముచ్చరించినచో వెంటనే లేచునని చెప్పెను. అంతట గోదాదేవి వైకుంఠధామా! శ్రియఃపతీ! పరమాత్మా! అని అనేక నామములతో అనేక విధములుగ స్తుతించెను. అత్తతో తన కూతురును తొందరగా లేపి మా వద్దకు పంపమని కోరుతుంది.

10-వ పాశురము :— కుంభకర్ణునిలాగ నిద్రపోతున్న మరి యొక గోపిక వద్దకు పోయి నిద్రలేపుటకు ప్రయత్నిస్తుంది. నిద్ర లేవకపోగా సమాధానమైనను చెప్పదు. తులసి మాలాధరుడయిన ఆ సర్వేశ్వరుని మంగళాశాసనము జేసిన, మనయందరి కోర్కెలు తీర్చును. ఇప్పటికైనను తెలివి తెచ్చుకొని, తలుపు తెరచి మాతో రావమ్మ అని నిద్రలేపుతుంది.

11-వ పాశురము :— నందగోకుల మందలి గోపాలురు అపరి మితమైన ధైర్యము గలవారు. పరాక్రమవంతులు. శత్రుసేనలను చీల్చి చెండాడివారు లెక్కలేనంతమంది గలరు. పశుసంపద గలవారు. అట్టి గొల్ల కులములో వెలుగు నిచ్చుటకు నీవు జన్మించితివి. నీ సౌందర్య లావణ్యాదులు వర్ణింప నలవిగాదు. నీ సర్వావయములు, నీ కదలికలు ఏమని వర్ణింతుము స్వామీ ! నీ చెలికత్తెలుకూడ నీ సర్వస్వభావములు పోలినవారే. అందువలన రక్తబంధువులగుటలో ఆశ్చర్యము లేదు. అటువంటి వారందరు, మేఘవర్ణుడైన శ్రీ పరమాత్మ వాకిటిముందుకు వచ్చి గానము చేయుచున్నారు. అని గాఢనిద్రలోనున్న మరియొక గోపికను నిద్రలేపుతు మా ప్రాణములు తీయక ఇకనైనను మాతో స్నాన

మాపుటకు లేచి రావమ్మా ! అని పిలుస్తుంది.

12-వ పాశురము :— శ్రీ గోదాదేవి మరియొక గోపిక నుద్దేశించి ఇట్లు మేలుకొలుపుచున్నది. గోకులమున గేదెలకు పాలుపిండు వారే లేకుండిరి. గేదెలను దూరముగ కట్టివేసినను తమ దూడలను తలచుకొన్నంతనె పాలు చేపునకు వచ్చెను. వాటి పొదుగునుండి పాలు విపరీతముగ వచ్చి ఇళ్ళు, వాకిళ్ళు తడిసి బోచ్చు బోచ్చయి పోయెను. ఉదయకాలమున పడే మంచువల్ల మా తలలు తడిసిపోవుచున్నవి. ఇంత కాలమైనను నీ వాకిలి ముందర చూరు పట్టుకొని శ్రీరామచంద్రమూర్తిని గురించి మనోహరముగ మే మంచరము కలసి పెద్ద గొంతుతో పాడు చున్న పాటలుగూడ నీకు వినబడుట లేదా ? నోరు విప్పి నీకు పాడుటకు అంత సిగ్గేమిటమ్మా ! ఇంతమంది వచ్చి నీ వాకిటిముందు పడికాపులు పడి మేల్కొలుపుచున్నను లేవవేవమ్మా !

13—వ పాశురము :— మాయామానుష విగ్రహుడైన శ్రీరామచంద్రమూర్తికిని లీలామానుష విగ్రహుడైన శ్రీకృష్ణ పరమాత్మకును భేదమేమియులేదు, ఇద్దరు శ్రీమన్నారాయణుని యొక్క అవతారములే. శ్రీరామచంద్రుడు పది తలలు గల రావణాసురుని సంహరించెను. శ్రీకృష్ణమూర్తి కొంగ రూపములో వచ్చిన రాక్షసుడగు బకాసురుని హతమార్చెను. మన గోపికలు వారి దివ్య చరిత్రలు గానముచేయుచు, స్నానమునకు బయలుదేరినారు. ఆకసమున నక్షత్రములు అస్తమించినవి. పక్షులు నీటి వంకకు బయలుదేరుచున్నవి. భళ్లున తెల్లవారుచున్నది. శరీరముతోబాటు మనస్సుగూడ చల్లబడునట్లు నీట మునిగి జలకమాడకుండ ప్రక్కపై పొర్లుచుండుట మంచిదిగాదు. ఈ శుభ కాలమున స్నానమాడుట పుణ్యమమ్మా బైటకు వచ్చి మాతో పాల్గొనమని పిలుస్తుంది.

14-వ పాశురము :— గోదాదేవి మరియొక గోపికతో మమ్ములనందరిని ముందుగనె నిద్దుర లేపెదనని నిన్ననేగదా చెప్పినది. సిగ్గులేక నీవే ఇట్లు నిద్రపోవుచున్నావా ? తోటలోని చెరువులో ఎఱ్ఱ కలువలు వికసించి, నల్లని కలువలు ముకుళించుకొని పోవుచున్నవి. తపోధనులు కావి బట్టలు కట్టుకొని తమ నిలయములకు దేవతార్చనకై బయలుదేరిపోవుచున్నారు. నీ మధురమైన స్వరముతో పాడే పాటలు వినవలయునని ఎంతో కోరికతో వచ్చాము. శంఖచక్రధరుడయిన ఆ గోవిందుని గానముచేసి, చెవులు త్రుప్పును వదులుగొట్టుటకు లేచిరావమ్మ, అని బ్రతిమాలుతు నిద్ర లేపుతుంది.

15-వ పాశురము :— గోదాదేవి గోపికలను నిద్రలేపుటకు ప్రయత్నించినప్పుడు ఆ గోపికలు యిచ్చిన సమాధానము ఈ పాశురము లలో వివరముగా యున్నది. ఆండాళ్ ఒక గోపికను నిద్రలేవలేదని అడిగినప్పుడు, ఆమె నేను యోగనిద్రలోనుండి, నేను ఏకాంతముగనుంచి శ్రీకృష్ణ పరమాత్మ దివ్య గుణములను తలచుకొంటు పాడుకొంటున్నాను. సరే పదండి నేనుగూడా మీతో వచ్చుచున్నానని సమాధానము చెప్పెను. వెంటనే మరికొందరు ఆమె చెప్పిన వాక్చాతుర్యమునకు అచ్చెరువంది, మాటలలో నిన్ను మించిన వారెవ్వరే ? అని చెప్పిరి. దానికి సమా ధానముగ, బయటనున్నవారితో మా యింటిమీదికి మీ రందరు దండెత్తి వచ్చినదిగాక, మీతో మాటలు పడవలసి వచ్చినదే ? మీతో నేను గెలువ లేను. ఎందుకు వాదము నేనే సమర్థురాలననుకొంటి. మీరు చాలా అమాయకులు గదా ! అని చెప్పెను. అప్పుడు బయటనున్నవారు ఇన్ని మాటలు దేనికి. మేము శ్రీకృష్ణుని గుణగణములను గురించి, మాట్లాడు కొనుటకే మేము పోవుచున్నాము, మా గోష్ఠిలో నీవుకూడ చేరవలెనని ప్రార్థించుటకే మేము వచ్చినది. నీకేమైన అభ్యంతరమున్నదాయని అడిగిరి.

అందరూ వచ్చినారాయని లోపలనున్న గోపిక అడుగును. నీకు అనుమానముగనున్న బయటికి వచ్చి లెక్కించుకోమని చెప్పిరి. వెంటనే లోపలనున్న గోపిక బైటికి వచ్చి మనము చేయవలసిన పని యేమని అడిగెను. అప్పుడు దుష్ట రాక్షసులను, కంసాది శత్రుసమూహమును, నాశనముచేసిన అనంత కల్యాణ గుణములు గల వాడైన ఆ గోపాలుని స్తుతించి, మనము అనుకున్న ధనుర్మాస వ్రతము సులభముగా చేసుకొనవలెనని ఆమెకు సమాధానమును చెప్పను.

16-వ పాశురము :— గోదాదేవి గోపాలుని తండ్రియైన నందుని గృహమును కాపలాకాయువానితో, మే మందరము వ్రతము చేయ సంకల్పించి గోపాలుని సుప్రభాతము పాడుటకు వచ్చినారము. నీవు ఏమియు అడ్డుచెప్పక రత్నఖచితమైన కవాటపు గడియతీసి భగవంతుని అనుగ్రహమునకు పాత్రులుగా చేయవలసినదని ప్రార్థిస్తుంది.

17-వ పాశురము :— స్త్రీలకు అగ్రగణ్యయును గోపకులమునకు దీపమువంటి దానివైన ఓ యశోదా దేవీ ! మేల్కొనుము తల్లి ! వస్త్రములను, తీర్థప్రసాదములను బీదలకు దానముచేసే ఓనందగోపాలుడా, త్రివిక్రమావతారమున ఆకాశమును ఛేధించుకొని సమస్త లోకములను వ్యాపించిన దేవాదిదేవుడవగు ఓ శ్రీకృష్ణా ! మేల్కొనవయ్యా స్వామి, నీ పాదమునందు బంగారు పెండేరము ధరించి సంపన్నుడవని ఖ్యాతి గాంచిన ఓ బలరామస్వామి ! నీవును, నీ తమ్ముడును నిద్రనుండి మేల్కొనవలసినదిగా ప్రార్థిస్తుంది.

18-వ పాశురము :— ఆండాళ్ళమ్మతోడి గోపికలతో నందుని సుందర భవన ప్రాంగణములో ప్రవేశించి, తలుపులు తెరువుమని ఎంత ప్రార్థించినను తలుపులు తీయలేదు. సమాధానము చెప్పలేదు. తరువాత రామకృష్ణులను భక్తితో లేచి రమ్మనమని ప్రార్థించింది. వారు

గూడ బదులుపలుకలేదు. విసిగి, చివరకు శ్రీకృష్ణ పరమాత్మ ప్రియురాలైన నీళాదేవిని లేపుటకు ప్రయత్నిస్తుంది. నందుడు మహా పరాక్రమ సంపన్నుడు. అట్టి వాని కోడలైన నీళాదేవీ ! నీ కేశములలోనుండు సుగంధ పరిమళము దశదిశలా వ్యాపించుచుండగా ఇంకను నీకు మెలుకువ రాలేదమ్మా ! వచ్చి తలుపు తెరువమని కోరుతుంది. ప్రజల నుద్దేశించి ఓ జనులారా ! కాలకృత్యములు జేసుకొను వేళయయినది. కోళ్ళు కూయుట మీ చెవులకు వినబడుట లేదా బండి గురివెంద తీగె పందిళ్ళ మీదనున్న కోకిల కూతలుగూడ వినబడుట లేదా, నీళా నీ అందమైన చేతి వ్రేళ్ళతో బంతిపట్టుకొనుచు ఆడు సమయమైనది. లేచి రావమ్మా, మే మందరము నీ పతియైన శ్రియఃపతిని, గానము చేయుటకు వచ్చినాము. ఉత్సాహముతో తలుపు తెరుపు దేవీ, లోక సంగ్రహార్థము మేము చేయ సంకల్పించిన ఈ వ్రతమున నీవుగూడ సహకరించి పుణ్యము కట్టుకొమ్మని ఆవేదనతో పాడుతుంది. (రామానుజుల వారికి ఈ పాశురమంటే మహా యిష్టపడే వాడట).

<u>19-వ పాశురము :—</u> శ్రీ కృష్ణ పరమాత్మ—నీళాదేవి శయనించిన గదిలో దీప స్తంభములు దేదీప్యమానంగా వెలుగుచున్నవి. వారు పడుకొన్న శయనమునకు "పంచశయన" మని పేరు. (అందము, చల్లదనము, మెత్తదనము, తెల్లదనము, సువాసన గలది). ఆ శయనము దంతపు కోళ్ళతో చేయబడిన హంసతూలికాతల్పము. నీళాదేవి శిరస్సున దాల్చిన పూలమాలలు వాడకుండనుండి మంచి సువాసన వచ్చుచున్నవి. ఆమె స్తనములు శ్రీకృష్ణ పరమాత్మయొక్క వక్షస్థలము కప్పివేయుచుండుటచే, ఆకుచాలింగన సుఖమునకు మత్తుడైన శ్రీకృష్ణ పరమాత్మకు గోపికల పిలుపు వినబడేటట్లు లేదు. ఒకవేళ ఆయనకు వినబడి లేచుటకు ప్రయత్నించినను, వృక్షమునకు లతలవలె పెనవేసికొని

యున్న నీళాదేవి ఆయనను గట్టిగా అదుముకొని యున్నందున లేవ లేదేమో.

(ఏకాంతమున నీళాగాఢాలింగన సుఖపరవశుడై యున్న శ్రీకృష్ణునకు గోపికల పిలుపు వినబడినట్లు లేదు. విన్పించినను ఆమె బాహుబంధము నుండి విముక్తి పొందలేక రాడేమో), వీరు అనుకున్నట్లే అయినది తలుపులు తీయలేదు. అప్పుడు శ్రీకృష్ణునితో గల ఆనందము, సుఖము నీ వొక్కతవేనా అనుభవించేది ? మా యందరి మొర ఏమికావలయును నీవు నీ భర్తను వదలిరాలేకపోతే పోయావుగాని, మాకు ప్రూరట కల్గ మటకు నీవు ఒక్క పర్యాయము బయటకి వచ్చి, ఒక్కమాట పలికితే పాపముచుట్టుకొనునా తల్లీ, అని ప్రాథేయపూర్వకముగా ప్రార్థిస్తుంది. శ్రీకృష్ణుడు నోరుతెరచి ఏమైనా చెప్పునేమో యని తలచిన నీళాదేవి ఆయ నను నివారించును. శ్రీకృష్ణ పరమాత్మను చూచుటకై గోపికలతో కల వెళ్ళిన గోదాదేవి తాపత్రయం ఆవేదన చెప్పనలవిగాదు.

20—వ పాశురము :— సమస్త దేవతలకును నీవు ముందు నుండి వారి భయములను పోగొట్టు మహా బలవంతుడవు. ఆశ్రితుల రక్షించు, శత్రువులను శిక్షించు, ఓ పరమాత్మా నిద్దురలే స్వామీ అ పరమాత్మను ప్రార్థిస్తుంది. ఎంత బ్రతిమాలినను నిద్దుర లేవలేదు కలశముల (గుండ్రని చెంబుల)ను బోలిన మృదువైన స్తనములు, పగ పండును బోలిన పెదిమలు, సన్నని నడుము, సర్వావయ సౌందర్యము గ నీళాదేవీ నిద్రలేవమ్మా విసనకఱ్ఱ, అద్దము యిచ్చి నీ ప్రియనాయకునిత మమ్ములను స్నానముచేయింపు తల్లీ అని స్తుతించిరి.

21-వ పాశురము :— నందునకు గల గోసంపద అపారమైనది కొండంతటి పాలిచ్చునట్టివి. నందునకు సుపుత్రుడవైన నందగోపాల

శ్రీకృష్ణ స్వామీ ప్రమాణములై, ప్రసిద్ధములయిన వేదములే, నీమహిమను తెలుసుకొనలేక పోయినవి. నీకు ఓడిపోయిన శత్రువులు, నీ కృప కోసమై, నీ వాకిట పడికాపులు కాయుచున్నారు. మేము భక్తితో నీకు మంగళహారతి యిచ్చుటకు వచ్చినాము. శరణాగతులమైన మమ్ము కరుణించి శరణాగత వత్సలుడను బిరుదును నిలుపుకొనుము స్వామీ! అని శ్రీధరుని గోదాదేవి ప్రార్థిస్తుంది.

22-వ పాశురము :— పరమాత్మా! ఈ సువిశాల సుందరభూమిని పరిపాలించిన చక్రవర్తులందరు తమ యహంకారమును వదులుకొని, నీ కృపకోసమై నీ పాదకములవద్ద మేకల మందలవలె కాచుకొని యున్నారు. నీ దయతో గూడిన చూపులు, ఎప్పుడు వారిపై పడునా యని యెదురు చూచుచుందురు. ఆ చక్రవర్తులకు గల గుణగుణములు నాకు లేకున్నను ఆ రీతితో వారివలెనే, మీ సన్నిధికి శరణార్థులమై వచ్చినాము. నీవు దయతో ఒక్క పర్యాయము మమ్ము చూచినచో, మా పాపములు భస్మమై పోవును. మా కష్టములు తీరిపోవును. నీవు మమ్ము అనుగ్రహించక తప్పదు అని ఆండాళ్ వేడుకొంటుంది.

23-వ పాశురము :— వర్షాకాలములో పర్వత గృహాలలో మృగరాజైన సింహము ఒళ్ళుమరచి నిద్రపోతుంది. మెడమీద నున్న జూలునుండి మంచివాసన వస్తుంది. గుహనుండి బైటికివచ్చి భయంకరముగ నలుదిక్కులా పరికించి చూస్తుంది. తనను ఆశ్రయించి వచ్చిన మృగముల పనులను తీర్చును. అటులనే నీవు నీ సౌధముల నుండి బైటికివచ్చి నీ ఆసన మలంకరించి, మా కష్టములను విచారించు కృష్ణా యని దీనముగా ఆండాళ్ భగవానుని ప్రార్థిస్తుంది.

24-వ పాశురము :— గోదాదేవి శ్రీకృష్ణుని పరాక్రమము ఇట్లు

అని దీనముగ భక్తిపరవశమై స్వామిని వేడుకుంటుంది.

29-వ పాశురము :— ఇదివరకు గోదాదేవి గోవిందుని ప్రార్థిం నందుకు కొన్ని వాద్యములిచ్చెను వేకువనే ఈ నెల దినములు మీ దివ్య సన్నిధికివచ్చి మంగళములు పాడినది ఈ వాద్యములుపొంది తిరి పోవుటకుగాదు. గోవులంటే నీకు ప్రియము గోవులను కాయుచున్నందు వాటిద్వారా మేముగూడ నీకు ప్రియమేగదా, పశువులనేకాచి వాటిని రక్షిం కాలక్షేపము చేయుచున్నందున మాలోకొంత పశుత్వముతోగూడిన అజ్ఞా ముంటుంది. ఆ అజ్ఞానము కారణముగా దీసుకొనక మేము చేయుచున్న అంతరంగ దాస్యము మీరు అంగీకరించమని ప్రార్థిస్తున్నాను. ఎన్ని కష్టమ వచ్చినను సర్వకాల సర్వావస్థలయందు అన్నిజన్మలలోను మీ సేవచేయుచ మీకు కైంకర్యముచేయు పనియందే మెలగునట్లు మా కందరికి మం సంకల్పమొసంగమని కోరుచున్నాను మాకు భగవంతుని సేవించే కోరి తప్ప, ఇతర కోరికలు మా మనస్సులలో నుండకుండునట్లు చేయవలసిన ఒకవేళ వేరు కోరికలు కలిగినప్పుడు వెంటనే మా మనస్సులనుం తొలగించమని ప్రార్థిస్తున్నాను.

30-వ పాశురము :—

ఏకోహవై నారాయణ ఆసీత్ ॥
నబ్రహ్మా - నేశానో నే మేద్యావా పృథివీ ॥

నారాయణుడొక్కడే పరతత్త్వము బ్రహ్మగాని - ఈశ్వరుడుగాని ద్యావాపృథివులుగాని కావు అనిశ్రుతి చెప్పుచున్నది.

ఆ నారాయణుడే సమస్తలోకములను సృష్టించి పోషించి లయింప

చేస్తున్నాడు అతని రూపమెట్టిదో ఆయనను నమ్ముకొని ప్రార్థించి సేవించిన భక్తులకే తెలియవలెను. అన్యులకు తెలియదు. పదార్థములు తిన్నవానికే వాటిరుచి తెలుస్తుంది. ఎన్ని విధములుగా చెప్పినను తినని వానికి ఆ పదార్థములరుచి తెలియదు. ప్రతి యుగమునందున ఆ నారాయణుడే ఆయాకాలముల తగుచితములైన యవతారములుదాల్చి ధర్మ సంస్థాపన చేయుచుండును. ఆ నారాయణుడే రాముడు-కృష్ణుడు. గోవిందుడు కేశవుడు. మాధవుడు మొదలగు అనంత నామములతో పిలువబడుచుండెను ఒకే వస్తువును, ఎన్ని అద్దములలో చూచినను ఆ రూపమే కనపడునట్లు సూర్యకిరణములు ఏవస్తువుమీద ప్రసరించినను. అదే కాంతినిచ్చునట్లు ఆ పరబ్రహ్మ - పరవస్తువు - ఆ నారాయణుడేయని స్పష్టముగా తెలియు చున్నది.

గోకులమున చంద్రబింబ సమానులైన గోపికలు కేశవుడై ధరలో శ్రీకృష్ణ పరమాత్మనుగూర్చి కాత్యాయనీ వ్రతమాచరించి పరమార్థమును బొందినారు ఆ విధానముననె పెరియాళ్వారనబడు విష్ణుచిత్తుని పుత్రిక గోదాదేవి (ఆండాళ్) ఆ వ్రతమాచరించి తిరుప్పావై అను గ్రంథమును, ద్రవిడ భాషలో వ్రాసి గానమేచేసినది, తన్ను గోపికగ భావించి గోపికలు శ్రీకృష్ణుని దయకు పాత్రులైనట్లు ఈ మహాతల్లిగూడ భగవంతునికి ప్రీతిపాత్రురాలైనది. గోకులమందు గోపికలు ఆ శ్రీకృష్ణుని సమకాలికులు గాన వారు ఆ దేవుని సాన్నిధ్య భాగ్యమును బొందగలిగిరి.

అందువలననె శ్రీగోదాదేవి మార్గశిమా సముత్తమమైనదని తెలుసు కొని, కాత్యాయనీ వ్రతమాచరించి శ్రీకృష్ణ పరమాత్మ కృపకు సంపూర్ణ ముగా పాత్రురాలాయెను.

శ్రీరంగనాథుని పాదుకలు శిరసావహించి ప్రతివారు ఆ శ్రియఃపతిని

ధనుర్మాసవ్రత విధానముతో సేవించినవారికి తమ తమ కోర్కెలు నెఱవేరి భగవత్సాన్నిధ్యము బొందుట తథ్యము.

"పడియాయ్క్కిడన్దున్ పవళవాయ్కాణ్బేనే"

పరమ భక్తాగ్రేసరుడైన కులశేఖర ఆళ్వారు శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ నీ కొండకు మెట్టుగానుండినైనను పగడమువంటి నీ పెదిమలు చూచుచు. కాలక్షేపముచేయు భాగ్యము నా కబ్బెడినిగదా, యని ప్రార్థించెను.

# "నాయ్చ్చియార్ తిరుమొళి"

పరమాత్మయైన శ్రీకృష్ణుని పొందుటకై ధనుర్మాస వ్రతము గావించియు గోదాదేవి ఆయనను పొందజాలకపోయెను. తిరుప్పావైలో యశోదా కిశోరుని సంకీర్తనలతో నారంభించినది. ఆయనను పొందజాలక పోయినందువలన కలిగిన వియోగ దుఃఖమును, పరమాత్మయైన శ్రీకృష్ణుని సమానముగ కల్గింపుమని, గోపికలు పడిన వియోగ బాధలు తను అనుభవిస్తున్నట్లు మన్మధదేవుని ఆరాధిస్తుంది. భగవత్ ప్రాప్తిదాహకామము తీర్చ సమర్ధుడు, మన్మధుడు తప్ప అన్యులు లేరని తెలుసుకొని అతనినే సమర్ధుడయిన సారధిగా తలుస్తుంది.

"నాయ్చ్చియార్ తిరుమొళి" గ్రంథము 143 పాశురములు (గేయములు) గలిగి, పదునాలుగు భాగములు గలిగినది. బాలిక దశలోనున్నప్పుడు సహజముగ అందరు కలసి ఆనందోత్సాహములతో వినోద కాలక్షేపములు చేయుదురు. "నాయ్చ్చియార్ తిరుమొళిలో" ఏకాంతముగ పడే వియోగము దుఃఖరిసముగా మారెను. ఈ వియోగ దుఃఖమే అధికమై ప్రపంచమును మరచి రంగనాథ స్వామిలో లీనమైపోవుటకు మార్గమైనది. 143 పాశురములు పదునాలుగు భావములుగల "నాయ్చ్చియార్ తిరుమొళి" గ్రంథములోని విషయములను సంగ్రహముగ వ్రాసితిని.

1–వ తిరుమొళి ::— ఈ ప్రకరణలో "నాయ్చ్చియార్: స్త్రీని గౌరవ పదముగా వాడెదరు". "తిరుమొళి: శుభముతో గూడుకొన్న వాక్కు". మన్మధునితో తనను బాణముగ తొడిగి, శ్రీకృష్ణుని నామమును మనస్సున తలచి, తా నతనిని పొందునట్లు వదులుమనును. నాకు

వేంకటనాథుని సమాగమము కల్పించి పుణ్యముకట్టుకొనమని ప్రార్థిస్తుంది. ఆ స్వామి దర్శన మిస్తాడని నమ్మి మార్గశిమాసమున వ్రతమాచరించినాను పుష్యమాసము వచ్చినది. ఆ నమ్మకముతోనే ఉండి ఈ స్థలమంతయు అలంకరించుచున్నాను. ఓ కామదేవా, నీ కిష్టమైన ఉమ్మెత్త పువ్వులను మోదుగ పూవులను సంపాదించి మూడు పూటల నీ చరణములను పూజించుచు, నిన్నే శరణుజొచ్చి ప్రార్థించుచున్నాను. బాల్యమున ఆ గోపాలకృష్ణుని కొంటె చేష్టలను తలచుకొని పొంగిపోవుచున్నాను, నా శరీరమును ఆ గోపాలకృష్ణునికే సమర్పించుకొనుచున్నాను.

శంఖచక్రములు ధరించిన ఆ రంగనాథుని కొక్కనికే నాపయోధరము (శరీరము)లనుభవించుటకు అర్హత గలదు. ఇతర మనుష్యులనుభవించే పాపపు మాటలు నా చెవినబడగూడదు. ఈ పురుషోత్తముని కలియుటకు, ఆయన కటాక్షము కలుగునట్లు నీవు ప్రయత్నించి నన్ను అనుగ్రహించమని కోరుచున్నాను. ఓ మదనా నీకు రుచిగల పదార్థములు సమర్పించి, నేను ఆరాధించుచున్నాను. శ్రీకృష్ణుడు నాగాత్రమును పుస్తకములను (సర్వావయవములను) తన శ్రీకరములతో తాకునట్లు చేయుమా ఎంతటి దూరములోనున్నను ప్రేమసిప్రియులను, జతపరచుశక్తి గల కామదేవా, ఒంటిపూట భుజించుచు నేను చేయుచున్న నాతపో విధానమును నా స్వామి కెరిగింపుము. మూడుపూటలా నీకు ప్రణామముజేసి నీ చరణకమలములయందు పరిశుద్ధములగు పుష్పములను అర్పించుచున్నాను. కఠినత్వము చూపవద్దనియు కంసుని వాకిటనున్న కువలయాపీడనమను గజముయొక్క మదమణచి, దంతముల నూడబెరికి,బకాసురుని నోటిని చీల్చిన శ్రీకృష్ణునితో చేర్చవలసినదిగా ఆండాళ్ ప్రార్థిస్తుంది.

<u>2-వ తిరుమొళి</u> :— ఈ ప్రకరణములో గోదాదేవి వ్రేపల్లెలో గోపికలతో ఇసుకతో బొమ్మరిల్లు కట్టుకొన్నట్లు శ్రీకృష్ణుడు వాటిని

చెడగొట్టగా ఈమె ఆ పనిని చేయవద్దని నివారించుచున్నట్లు తలుస్తుంది సహస్రనామములతో స్తుతింపబడు ఓ నారాయణా, ఆశ్రితులను రక్షించుటకు నరుడుగా అవతరించిన దశరథనందనా, క్షీరసాగరమున మఱ్ఱియాకుపై పవళించి, యోగనిద్రలోనుండి జగత్తును సృష్టించినస్వామీ, హిరణ్యకశిపుని శిక్షించి ప్రహ్లాదుని రక్షించిన పరమాత్మా, మొసలి కోఱలకు చిక్కిన గజేంద్రుని కాపాడిన శ్రీహరీ ? యశోద నిన్ను కన్నయ్యగా భావించి, బ్రహ్మానందపడుచున్నను, మాకు బాధలు తప్పడము లేదు. వసంతకాలము వచ్చుచున్నది. ఫాల్గుణమాసములోనే నా దేవుడు వచ్చే మార్గమును అలంకరించుచున్నాను. గాజులు ధరించిన సుతిమెత్తని మా చేతులతో సన్నని ఇసుకతో యీ చిన్న బొమ్మరిళ్ళను నిర్మించుటకు చాలా శ్రమపడినాము. నీ ముఖమున ఇంద్రజాల మహిమ ఏమైనా ఉన్నదేమో ! నీ మాయమాటలు, పనులు, మాకు మతులు పోవుచున్నవి. మా బొమ్మరిల్లు పాడుచేయవలదని వేడుకుంటుంది. నీవు, అందముగా తీర్చిన ముగ్గులు, బొమ్మరిల్లు పాడుచేసినను నీపై మాకు కోపమురాదు. హృదయములలో నిన్ను దాచుకుందుము. సాగరుని బంధించి, రాక్షసులను సమూలముగ సంహరించి లంకను నామరూపములు లేకుండ జేసి సీతాదేవిని తెచ్చుకొన్న వీరుడవు. వక్షోజములైనను, బాగుగా ఎదుగని అల్పవయస్సులోనుండి మేము కట్టుచున్న చిట్టి ఇండ్లను నీవు పాడుచేయుటకు కారణము మాకు తెలియకున్నది. చక్రాయుధమును దాల్చి, దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించే ఓ గోవిందా ! ఒక్క నీ భార్యను తెచ్చుకొనుటకై కోతిమూకను వెంటబెట్టుకొని ఇసుకతోను, రాళ్ళతోను సేతువును కట్టినావు గదా !

నీవు కోరికగానున్న వెళ్ళి ఆ సేతువును పాడుచేసుకో. శ్రమించి కట్టుకొన్న ఇసుక ఇళ్ళను కాలితో తన్ని పాడుచేసిన నీకేమి లాభమయ్యా

నీ వెంత గొప్పవాడవైననూ నీ కొంటెచేష్టలవల్ల నీపై విరక్తి గలుగు చున్నది. అందువలననె నేను నా చెలికత్తెలు నీ బాధలు పడలేక రహస్యముగ కలుసుకొన్నాము. ఎట్లాగో మా అందరిలో చేరి మంద హాసము చేయుచున్నావు. దీనితో బొమ్మరిల్లేగాక, మనస్సులుగూడ పాడైపోవుచున్నవి. నీవు యీ విధముగ ఒంటరిగ మాతో సమావేశ మగుట మావారు చూచిన మేము అపనిందలకు గురికావలసివచ్చును.

౨-వ తిరుమొళి :— ఈ ప్రకరణములో గోపికా వస్త్రాపహరణ గాథ వర్ణింపబడును. మేము కోడి కూయుటకు ముందుగనె యీ సర స్సులో స్నానమాడుటకు వచ్చినాము. ఈ సరస్సులో అనేకమంది స్త్రీలు స్నానమాడుచుందురుగదా యని వచ్చితిమి. కృష్ణా ! నీ విచటికి ఏ మార్గమున వచ్చి కుందవృక్షములో మా వస్త్రములు దాచినావు. ఆశ్రితులను వ్యామోహపరచగల ఆశ్చర్యము గల శక్తి యుక్తి గల వాడవే ! సూర్యుడుగూడ ఉదయించినాడు. మమ్మలను శ్రమపెట్టకుండ నీవు దాచిన వస్త్రములు, మా కిమ్ము స్వామీ ! అమృతము బోలినవాడవే! వస్త్రములు లేకుండ ఎట్లు బైటకి రాగలము. ఏడ్చి, ఏడ్చి మా కన్నులు వాచియున్నవి. నీవు ఆలస్యము చేసినకొద్ది, జలములో గల చేపలు మమ్ము బాధించుచున్నవి. తామరతూండ్లు, మా పాదములు పెనవేసికొని బాధించుచున్నవి. కోతులతో కాలము గడిపిన నీకు కోతిచేష్టలు గాక మరేమి అబ్బును. ఈ విధముగ మా వస్త్రము లపహరించి, చెట్టెక్కి కూర్చుండుట అవినీతియని గూడ తెలియదా. ఎవరితోనైనను చెప్పుకుందా మన్నను, ఊరు చాలా దూరముగానున్నది. ఇండ్లు అంతకంటె దూర ములో నున్నవి. మీ మీద మాకు ప్రేమ వున్నదని తెలిస్తే మా తల్లులు బ్రతుకనిత్తురా ! మా పెద్దల కిష్టముకాని కార్యమునకు మేము సమ్మతింపము,

బాల్యచేష్టలుగదా యని తలచినను, మా తల్లులు అసలే సమ్మతింపరు. నిన్ను మనసారా నమ్మిన మేమేగాక, ఇతర స్త్రీలుగూడ మాతోపాటు బాధలుపడుచున్నారు. ఇది ఎవ్వరికి క్షేమముగాదు. యశోద నిన్ను ఆదలింపకుండ విడచివేసినదా ! మా పెద్దల కివి తెలిసినచో, ఆయుధములతో వచ్చెదరు. చూచేవారలకు వినోదముగా నుండును. కుందవృక్షములో నీవు దాచిన వస్త్రములు మా కిచ్చి మర్యాద కాపాడు కృష్ణా యని గోపికలు ప్రార్థించినట్లు గోదాదేవి భావించి పాడుచున్నది.

4-వ తిరుమొళి :— చిత్తశుద్ధిగల భక్తులు భౌతికంగా నుంటె సమస్త ప్రాపంచిక విషయములను మరచి వారు ఊహించే విషయములే వాస్తవములనిభావిస్తారు. అట్లే ఆండాళ్ గోపికలకు వస్త్రములిచ్చిశ్రీకృష్ణుడు మాయమయ్యెనని తలుస్తుంది. అతనిని కలుసుకొను టెట్లాయని గోదాదేవికి ఆరాటము పెరుగజొచ్చెను. ప్రియుని సమాగమము లభించునా ! లేదా యని యామె ప్రశ్నవేసుకొనెను. వృత్తాకారముగ చిన్న సున్నను చుట్టి మరల సున్నలు పెద్ద పెద్దవిగా చుట్టుచుపోవలెను. చివరకు రెండేసి సున్నల చొప్పున లెక్కపెట్టవలెను. సరిసంఖ్య వచ్చినచో ఫలితము సిద్ధించును. బేసిసంఖ్య వచ్చినచో ఫలితము సిద్ధించదని నిర్ణయించుకొంటుంది.

నిత్యసూరులు, నిత్యము అనుభవించుచు నమస్కారములు చేయించుకొనే ఆ కల్యాణ దివ్యమంగళ విగ్రహుడు, తిరుమలలో నిత్యవాసము చేయు సర్వేశ్వరుడు, చతుర్ముఖ బ్రహ్మ, సమస్త ఇంద్రాది దేవతలచే స్తుతింపదగిన పురుషోత్తముడు, దేవకీ వసుదేవుల తనయుడయిన శ్రీకృష్ణుడు యమున మడుగుననున్న కాళీయుని పడగపై దూకి, నాట్యమాడి దాని పొగరడించిన గోపాలుడు, నడక రాకముందే పెద్ద ఓలీడ్చు

బంగారమువలె మెరయు శరీరకాంతితో నొప్పారు ఆగరుక్త ధ్వజునికి, శంఖచక్రములు ధరించినవానికి, నా యవస్థతెలిపి, నాకు చూప గలిగినచో, నీకు సహస్రప్రణామములు జేసెదను. కావున నీవు వెళ్ళి నా ప్రియుడు, నావద్దకు వెంటనేవచ్చు ఉపాయమాలోచింపుము. నీవు మధురముగా పాడిన శ్రీధరుడు తప్పకవచ్చునని నా నమ్మకము.

నీకు తోడుకావలనన్న, క్షీరాన్నముబెట్టి, పాలుపోసిపెంచిన, నా అందమయిన, చిలుకను నీతో పంపెదను. నీవు నాకు ఏ విధముగాను తోడ్పడకపోయినయెడల ఈ తోటనుండి వెడలగొట్టుట తప్పదు. ఏ విధముగనైనను. నాప్రియుని సమాగము చేయుభారము నీదే! అని కోకిల నుద్దేశించి వార్తపంపును.

6-వ తిరుమొళి :— "గోదాదేవి తన ప్రియుడైన శ్రీయఃపతి స్వప్నములో కనపడిన సందర్భమును వర్ణించుచు. తన స్నేహితురాండ్రతో నిట్లు చెప్పుచున్నది. ఈ ప్రకరణములో గల పాశురములను వైష్ణవులు వివాహ సమయములలో పాడుదురు".

సమస్తజీవులకు అంతర్యామియైన శ్రీకృష్ణుడు వెయ్యి ఏనుగలతో ఈ నగరమున నూరేగుచు వచ్చుచున్నాడు. మనము ఆ స్వామికి ఎదురుగా బంగారుపూలతో తోరణస్తంభములు కట్టుచున్నాము. రేపే నా పెండ్లికి మాపెద్దలు ముహూర్తము పెట్టినారు. పెండ్లిపందిరి పోకచెట్లతో అలంకరింపగ, ఆ శ్రీకృష్ణుడు అక్కడకు ప్రవేశించెను. ఇంద్రాది దిక్పాలకులందరును. ఆ పరమాత్మతో నా వివాహము చేయింప మాయింటికి వచ్చినారు. మాతండ్రితో ఆకృష్ణమాత్మకు, నన్నిచ్చునట్లు ఆలోచనలు చేసినారు. మా ఆడుబిడ్డయైన దుర్గాదేవి పసుపుబట్టలతో పూలమాలలతో, నన్ను అలంకరించినది. బ్రాహ్మణోత్తములు పవిత్ర నదీతీర్థములు గొని

వచ్చి నన్ను ప్రోక్షించి మంగళాశాసనములు జేసిరి. సుందరులైన పుణ్య స్త్రీలు, తేజోవంతములైన, బంగారుకలశముల నెత్తుకొని, ఎదురుగా శ్రీకృష్ణుడు, తన పాదుకలను ప్రక్కవారికిచ్చి, కల్యాణవేదిక వద్దకు వచ్చినాడు.

మృదంగములు, దివ్యశంఖములు, మొదలైన వాద్యములు, మ్రోగగ ముత్యాలతో అమర్చిన పందిరిలో నా మేనబావయైన శ్రీకృష్ణుడు తానేవచ్చి నన్ను వివాహము జేసుకొనెను. బ్రాహ్మణశ్రేష్ఠులు శ్రావ్యమైన కంఠములతో మంత్రములు చదువుచు. పచ్చనిదర్భలు అగ్నిచుట్టు పరచి, అగ్నిలోసమిధలుంచి, హోమముజేసిరి. శ్రీకృష్ణుడు తనమృదుహస్తములతో నా పాణిగ్రహణముజేసి, హోమగుండమునకు ప్రదక్షిణముజేసెను. శ్రీమన్నారాయణుడే నాపాదము పట్టుకొని, నాచే సన్నికల్లుతొక్కించి, నాతో ఏడడుగులు వేసెను. అందమైన నాసోదరులువచ్చి, శ్రీకృష్ణునిచేయి, నాచేతనుంచిరి. మేముభయులము, దోరుగులనెత్తి (లాజలు=పేలాలు) అగ్నిలో వైచితిమి, కుంకుమపొడి, దివ్యచందనము, దేహమునకు రాచు కొని వసంతముతోజల్లిన వీధులయందు ప్రదక్షిణముచేస్తూ వసంతము లాడితిమి. పై విధముగ, తను కలగన్నట్లు స్నేహితురాండ్రతో గోదాదేవి చెపుతుంది.

<u>7-వ తిరుమొళి</u> :—గోదాదేవి స్వామిహస్తమున ధరించు పాంచ జన్యము (శంఖము)తో స్వామిని గురించి. ఈ విధముగా అడుగుచున్నది

ప్రకాశవంతమై, తెల్లనివర్ణముగలిగి, శ్రీనాధునిహస్తమున కీవితో ప్రకాశించుచు, ఒక్క క్షణమైనను, ఆ పరమాత్మను వీడకుండెదవు. దుష్ట రాక్షసుల, గుండెలపియునట్లు. మేఘగర్జనముచేయు ఓపాంచజన్యమా! మహాబలవంతుడయిన శ్రీకృష్ణునివద్ద, ఎల్లప్పుడు వుందుదువుగాన ఆస్వామి అధరముయొక్క రుచియెట్లుండునో తెలుపుము. పగడములవంటి ఆయన

పెదవులయందు, పచ్చకర్పూరపువాసన వెదజల్లునా? క్షీరసాగరమున, నీతో చాలవ సువులు పుట్టినను, ఎవ్వరు వాటిని తలపరు. నీవు ఎల్లప్పుడు, ఆయనకు సమీపములో, ముఖ్యముగా చేతిలోవుందువుగాన ఆయన గుణములు, రహస్యములు, నీకుతప్ప, మరెవ్వరికి తెలియదు. నీవురాజహంసలాగున్నావు. నీగొప్పతనము లోకోత్తరము, నీకు ఆ పద్మనాభునికి, దగ్గర చుట్టరికమున్నదని నాకు తెలియును. కాన నిన్ను గోవిందుని గురించి, ఇంతగా అడుగుతున్నాను.

8-వ తిరుమొళి :— నీలమేఘవర్ణముగల వేంకటనాథునకు తన విరహవేదనను తెలుపుమని శ్రావణమేఘములను గోదాదేవి ప్రార్థిస్తుంది.

వర్షాకాలపు ఓ శ్రావణమేఘములారా! యాచకులు, కోరకుండగనే వర్షింపు, ఉదారస్వభావము మీకుగలదు. మీరు మెఱుపుతీగెలతో కలిసి సుఖపడెదరు. మీదేహములు చల్లనిస్వభావము గలిగెయుండును. వర్ష ఋతువు తిరుమలలోనెప్పుడు నివసించును.

అన్నివైపుల స్వచ్ఛమైన పుణ్యతీర్థములతో నిండియుండు వేంకటాచలమున నివసించు, నా ప్రేమనాథుడు శ్రీనివాసుడు మీతో ఏమైనా వచ్చిన్నాడా? ఆయన సమాచారము మీకేమైన తెలియునా? కామాగ్ని నన్ను కాల్చివేయుచున్నది. రాత్రులందు మలయమారుతము దానికి సహాయపడు చున్నది. న శరీరకాంతితగ్గి మనస్సు చెదిపోయినది. నిద్రకు దూరమైనాను. నేను ఆయన దివ్యచరణసన్నిధిన దాసురాలిని. ఎంతకాలమని, నేను ఈ బాధపడగలను, సహనము నశించిన తరువాత కలిగెడుఫలితము మీకు తెలియును గదా! ఎల్లప్పుడు నేనుపడుచున్న ఈఆవేదనను, హృదయమున శ్రీమహాలక్ష్మిని ధరించి, వేంకటాచలమున విహరించుచున్న నాస్వామికి నాబాధలను దయతో నివేదించి, నావద్దకు చేరేటట్లు, ప్రయత్నించమని

మేఘములను ఆండాళ్ ప్రార్థిస్తుంది.

9-వ తిరుమొళి :— వర్షమైతే వచ్చినవెగాలి. ప్రియుడు రానందున గోదాదేవికి బాధ మరీ ఎక్కువైనది. ఆండాళ్ తిరుమాలిరుం జోలలో (గ్రామము పేరు)ని దృశ్యములనుగూర్చి వర్ణించుచున్నది. ఇంద్రగోపములు (ఆర్ద్రపురుగులు) మొదలయినవి కనబడుటచే విరహ వేదన మరింత అధికమై తన ఆవేదనను తెలుపుకొనుచున్నది. ఈ ప్రాంతమంతయు ఏనుగుల గుంపులు గుంపులుగా సంచరించుచున్నవి. మొల్లతీగెలు చక్కగా పుష్పించి, ఈ ప్రాంతమంతయు వ్యాపించియున్నవి కోవెలలు శ్రావ్యముగ పాడుచున్నవి. నెమళ్ళు చక్కగా నాట్యము చేయుచున్నవి.

పరిమళము గల అనేక జాతుల పుష్పములు చూచుటకు అందముగా నున్నవి. ఈ దృశ్యములు చూస్తున్నకొలది నా మనస్సు స్థిమితము లేక యున్నది. నా కోరిక నెరవేరిన నూరు గంగాళములు వెన్నను. నూరు గంగాళములు చక్కెరపొంగలి ప్రసాదమును సమర్పింతును స్వామీ! వాటిని నీవు వచ్చి ప్రీతితో స్వీకరించిన ఇంక ఎక్కువగ చేయిం చెదను. మందరమును, సముద్రమున నుంచి తరచి, అతి మధురమైన అమృతమును తీసి దేవతలకు సమర్పించితివి. విష్ణుపూజకు, పచ్చ గన్నేరు, పూవు పనికిరాదన్నట్లు, పచ్చగన్నేరు పూవును చూచినట్లు నన్ను చూడకుండా వుంటే నేను ధన్యురాలిని. నారాయణమూర్తి! నన్ను అన్ని విధముల కాపాడి నా కోర్కె తీర్చుమని ప్రార్థిస్తుంది.

10-వ తిరుమొళి :— వర్షాకాలమునందు, భూమియందు సమస్త పుష్పములు పుష్పించును. నల్లని పూవులను, నిలువుగా వికసించు పుష్పములను దొండపండులా వుండే లతలను, గంభీరముగానుండు మొల్లలను చూచి విరహబాధను అనుభవించుచున్నది. వాటికితోడు

ఆవనములో నాట్యముచేయుచున్న నెమళ్ళను, శ్రావ్యముగా కూయుచున్న కోకిలలనుచూచి, నన్నెందుకు హింసించుచున్నారని నిందించుచున్నది. శ్రీవేంకటాచలపతి. తెపతెపలాడుచున్న గరుడధ్వజముగల, రథముమీద ఆరోహించి, నావద్దకువచ్చిన, మేము మిమ్ముపిలిపించి, అత్యాసక్తితో మీ పాటలు విని, నాట్యమును చూడగలము మీరు మీపాటలు, ఆటలు, ఆపనిచో నాప్రాణములు పోయితీరును. నాప్రాణవల్లభుడు స్వైరవిహారము జేసి, నాసర్వస్వము హరించినాడు. ఓ సాగరమా నిన్ను నాస్వామి మందరాద్రితో మథించి, బాధించి, నీలోగల అమృతమును హరించినాడు. అట్లే నాలోని ఆత్మనుగూడ, ఆకర్షించి, నన్ను ప్రేమగా గైకొనమని, శయ్యగా జేసుకొన్న ఆదిశేషునిద్వారా నివేదింపమని గోదాదేవి ప్రార్థిస్తుంది.

11-వ తిరుమొళి :— శ్రీమన్నారాయణుడు భూదేవి-జానకి-రుక్మిణి మొదలగు వారియెడచూపుచున్న ప్రేమ అనురాగము అనుగ్రహము తలచుకొని అయ్యో! రంగనాథుడు నాపై ఎందుకు కరుణచూపడని గోదాదేవి దుఃఖించుచున్నది. దివ్యాభరణములుదాల్చిన అందమైన ఓతల్లులార! విషముగలిగి, క్రూరమైన పడగలుదాల్చిన ఆదిశేషునిపై శయనించు రంగనాథుడు నామొగమైనను చూచుటలేదే! నేనేమి చేయవలయును? విషముగ్రక్కే శేషతల్పమున బరుండినవానికి, మంచిబుద్ధులెచ్చటినుంచి వచ్చును దివ్యసుందరుడు. దొండపండురంగు గలిగి అందమైన ఆధరము గలిగినవాడు. దివ్యనేత్రములుగలిగిన సుందరుడైన ఆ రంగనాథునితో సమాగము లభింపనందున నాకంకణములు జారిపోవుచున్నవి. మహోన్నత ప్రాకారములచే దివ్యసుందర భవనములతో విరాజిల్లుచు శ్రీరంగక్షేత్రమున వేంచేసియుండు నాదివ్యసుందరుడు నన్ను గ్రహించుటకు తప్పకరాగలడని తోచుచున్నది, ఆస్వామి నామదిని ఎప్పుడో ఆకర్షించినాడు. శ్రీరంగమున

కధిపతియగు స్వామీ! నీవు రామావతారములో సీతాదేవి వియోగదుఃఖము భరించలేక, నిద్రాహారములుమాని, సముద్రమును బంధించి, ఎంతో కష్ట పడి శత్రుసంహారముజేసి, యామెను తెచ్చుకున్నసంగతి, జ్ఞాపకములేదా? రుక్మిణీదేవిని వివాహము చేసుకొనదలచి, సర్వసన్నాహములతో వచ్చిన శిశుపాలుని పరాభవించి నీవే ఆ కన్యను తీసుకొనిపోయిన సంగతి మరచి నావా? అటులనే నాలోగల బాధలను, గ్రహించి నాయెడ వైముఖ్యము చూపక నన్ను అనుగ్రహించు పురుషోత్తమా. అని అండాళ్ ప్రార్థిస్తుంది.

12-వ తిరుమొళి :— మధురనుండి ద్వారకవరకు బాల్యమున శ్రీకృష్ణుడు క్రీడించిన ప్రదేశములను గురించి వర్ణించును.

గోదాదేవి తనుపడే విరహవేదన, తనమాటలు-తనప్రవర్తన, తల్లి తండ్రులకు, బంధువులకుగూడ తెలిసి, మనస్తాపము పడుచున్నారనియు, వారు ప్రతికూలముగా నున్నారనియు తెలుసుకుంటుంది. నాకును-నాప్రియుడు డైన శ్రీకృష్ణపరమాత్మకు నడుమసాగుచున్న ప్రేమవ్యవహారము, ఎవరి బుద్ధికి అందనిది. చెవిటివారితో, మూగవాడు, మాట్లాడినట్లుంటుంది. నాస్థితి అందరికి తెలిసినదే. ఎవరు ఎంతనిందించినను భయపడను. తల్లి-తండ్రి-బంధువర్గము ఉండగ, యీకన్య అందరిని తిరస్కరించి తన యిష్టమువచ్చినట్లు తిరుగుచున్నది అనునిందనాకు కలిగించవద్దు. నాసమస్త అవయములు ఆ గోవిందునితప్ప మరొకరిని కామింపవు. నాలోగల వ్యాధిని ఎవరు నిర్ణయించలేరు. నాప్రియుడు గోపాలకృష్ణుడు గొల్లకులమున పుట్టినవాడని, గోగణము మేపుచున్నాడని-వెన్నదొంగిలించి, ఱోటికి కట్ట బడినాడని, మీరు తక్కువగా చూస్తున్నారేమో' అతను త్రిలోకము-ను వ్యాపించి, దుష్టులను శిక్షించి, ఆర్తులను రక్షించిన,ఆర్తత్రాణపరాయణుడు. ఈబాలిక ముక్కుమొగము నెరుగని పరాయివానిపై ప్రేమచూపించు చున్నదని, నిందపాలుదేరి, మీమంచితనము పోవును. మీరుతలలు వంచు

కొనవలసిన స్థితి రాకముందే, ద్వారకకు నన్నుగొనిపొండు. ఆమూర్తిని కన్నులార కాంచగలిగినప్పుడే, నా రోగము తగ్గును.

ఈచల్లని వర్షాకాలము, వనములకోగల నీలపుష్పములు, తామర పూవులు, చూస్తుంటే గోపాలకృష్ణునివద్దకు, త్వరగా చేరుమని ప్రోత్స హించుచున్నవి. ఆస్వామితప్ప నాకు వేరేజీవితములేదు. శీఘ్రముగ నన్ను ఆ శ్రీకృష్ణపరమాత్మవద్దకు తీసుకొనిపొండని బ్రతిమాలుతుంది గోదాదేవి.

13-వ తిరుమొళి :— మీరునన్ను ఆ శ్రీకృష్ణునివద్దకు తీసుకొనక పోయినచో ఆయన వదలిన వస్తువులనుతెచ్చి, నాప్రాణములు నిలుపుడని బంధువులను వేడుకుంటుంది గోదాదేవి. నేను ఆ శ్రీకృష్ణపరమాత్మనే పరదైవతమని నమ్ముచున్నాను. మీమాటలు, పుండుమీద కారము చల్లి నట్లున్నవి శ్రీకృష్ణుడు ధరించిన, పీతాంబరమునుతెచ్చి, దానిగాలి నా మీద పడునట్లుచేయుడు. క్రూరమైనమాటలు మాటలాడక, స్వామిధరించిన, చల్లని తులసిమాలతెచ్చి, నాకొప్పునచుట్టి కాపాడుడు. ఆయన వక్షస్థలము మీదగల వనమాలికనుతెచ్చి నా వక్షముననుంచండి, అపుడు హృదయ తాపము తగును.

ఎంత విలపించినను ఎన్ని నమస్కారములు చేసినను ఆయ దివ్యమంగళ విగ్రహమును నాకు చూపలేదు. అభయవాక్కు అయిన యివ్వలేదు. ఆయన పాదముంచిన స్థలమే నాకు దివ్యస్థ పూజనీయమై యున్నది. ఆ స్థలమున రాలిన పాద రేణువులు నా శరీరము మీదనుంచి, పుణ్యము కట్టుకొనుడు. నాకు ఆయన వేరేదిక్కులేదు. ఆయన విశాల బాహువులలో నా స్తనద్వయము కల యుండునట్లు బంధింపుడు. (నా శరీరము లీనమైపోవునట్లు అర్థము). నాకు సర్వస్వము ఆయనే యని బహువిధములుగా గోదాదేవి వేడు కుంటుంది.

14-వ తిరుమొళి :— గోదాదేవి తను ప్రేమించిన ప్రాణనాథుడు శ్రీకృష్ణ పరమాత్మ ఎక్కడనైన కనిపించెనా ? యని ప్రశ్న వేసుకొని అట్టివానిని బృందావనమున చూచితిమని సమాధానము వచ్చినట్లు భావించు కుంటుంది. తమిళ భాషలో ఈ కవిత్వ రచన అద్భుతముగా నున్నట్లు తమిళ పండితులు చెప్పెదరు.

ప్రశ్న : బలరాముని తమ్ముడనని చెప్పుచు సంతోషముతో రంకెలు వేసు తిరుగుచున్న నల్లని ఆబోతు మీకు ఎక్కడనైన కన పడినదా ?

స. : అవును, అట్టి ఆబోతు గోగణమును మేపుచు, నీరు త్రాగించుచు, బృందావనములో కనపడిపది.

ప్రశ్న : నా వియోగ బాధను గ్రహించక, నన్ను దుఃఖములో పడివైచి పిచ్చెక్కించి, గోపికాబృందముతో, ఆడుకొనుచు కాలక్షేపము చేయుచున్న గోవిందనామము గల కాలవృషభము, సంచరించుట మీరు చూచినారా ?

స. : ఆ బృందావనములోనే, మీరు చెప్పిన పోలికలు గలవాడు మా కంటబడినాడు. అతని త్రొమ్మున వనమాల కలదు. అతడు తన సహవాసగాండ్రతో స్వేచ్ఛగా తిరుగుచున్నాడు.

ప్రశ్న : కన్నెలపై వ్యామోహము గలిగి వారిని వ్యామోహపరచుచున్న వాడు కనపడినాడా ?

స. : ఎండను తనపై పడనీకుండ గరుత్మంతుని రెక్కలను గొడుగుగా జేసుకొని ఆకాశమునుండి బృందావనములోనికి దిగుచుండగా చూచినాము.

ప్రశ్న : నీలమేఘవర్ణము గలిగి, వికసించిన పద్మమువలె నేత్రములు కలిగి తన నేత్రములతోనే నన్ను కట్టివేసి తన వెంటనే తీసుకొనిపోవుచున్న వానిని మీరు చూచినారా ?

స. : ముత్యాలతో పొదగబడిన ధోవతి కట్టుకొని నీవు చెప్పిన లక్షణములతో ఠీవిగా నడచిపోవుచున్నవానిని బృందావనములో చూచినాము.

ప్రశ్న : నాకు సఖుడై, ప్రియుడై, నీలరత్నమువలె నాకు పరమ భోగ్యుడై పట్టు తప్పించుకొని తిరుగుచున్న నా ప్రియుడు మీకు కనుపించెనా ?

స. : దివ్యశరీరముతో ధగధగ మెరియుచు, పట్టు పీతాంబరమును దాల్చి నీ వడిగిన యువకుని బృందావనములో చూచినాము.

ప్రశ్న : భక్తుల దోషములను సహితము లెక్కచేయక మంచి గుణములుగనె భావించి, సహనము గలిగియున్న శ్రీకృష్ణుని మీరు చూచినారా ?

స. : రమ్యమై నక్షత్రముల కాంతితో విరాజిల్లుచున్న యాకాశమువలె నొప్పారుచు, తన స్నేహితులతో తిరుగుచున్నవానిని బృందావనములో గాంచితిమి,

ప్రశ్న : సుదర్శన, పాంచజన్యములను తన సుందర హస్తములయందు ధరించి, పీతాంబరధారియై ఆశ్రితులకు కృపారసమును కురిపించు శ్రీనివాసుని నెందైనా కాంచితిరా ?

స. , మధుపానముకొరకు తుమ్మెదలు అంతా వ్యాపించినట్లు నాట్యముచేయుచున్న శ్రీనివాసుని బృందావనమున గాంచితిమి.

ప్రశ్న : లోకములను సృష్టించి, బ్రహ్మాది ప్రజాపతులను గూడ సృష్టించినాడు. ఆ బ్రహ్మకు, నాభికమలమునే నివాసముగా కల్పించినాడు. ఈ విధములగు లీలలుగల శ్రీకృష్ణుని కన్నారా ?

స. : క్రూర రాక్షసులను వెదకుచు తానే అరణ్యములకుబోయి, బకాసురాదులగు రాక్షసులను మట్టుబెట్టిన బలశాలియైన గోపాలకృష్ణుని మకరికి చిక్కి బాధపడు కరిని రక్షించిన జగదేక శరణ్యుడగు శ్రీకృష్ణ పరమాత్మను సందేహము లేక బృందావనములో చూచితిమి,

# "భక్త మీరాబాయి చరిత్ర"

" మేరోతుగిరి ధరగోపాల్ దూసరనకో ఈ
జాకేసిరిమోర్ ముకుటమేరోపతిసో ఈ"

గోవర్ధనగిరి నెత్తిన గోపాలుడు నావాడు. నాకు కావలసిన వాడు. నేను కోరినవాడు వాడొక్కడే. మరెవ్వరితోను నాకు సంబంధము లేదు.

మీరాబాయి జన్మస్థలము ఉత్తర భారతదేశములో రాజస్థాన్. రాజస్థాన్‌లో జోథపూర్ సంస్థానాన్ని రావ్ జోధాజి స్థాపించెను. ఆయన మీరాబాయికి ప్రపితామహుడు. ఇతని కుమారుని పేరు రావ్దూదాజీ అతని నాలుగవ కుమారుని పేరు రత్నసింహ, ఇతను మీరాబాయి తండ్రి. మీరాబాయి జన్మించుటవలన యుద్ధభూమిగా ప్రసిద్ధికెక్కిన రాజస్థాన్ భక్తిభూమిగా గూడ ప్రఖ్యాతి బడసెను. ఈమె చిన్నతనము నుండి చివరి క్షణంవరకు భక్తిపరవశమై, ఆ భక్తితత్వముతోనే జీవితము గడిపిన పుణ్యమూర్తి. శ్రీకృష్ణ పరమాత్మను తన ఆరాధ్య దైవముగ భావించెను. ఆమె మధురభక్తిని ప్రధానముగా దీసుకొని, ఆ మధురభక్తితోనే, తాను నిత్యము శ్రీకృష్ణుని స్తోత్రముజేసెడిది.

ఆమె చిన్నతనములో ఒకసాధువు తనయింటికివచ్చి, నిత్యము పూజచేసుకొనుచుండెను. ఆతని పూజలో గోవర్ధనగిరిధారి (శ్రీకృష్ణ పరమాత్మ) విగ్రహమునుజూచి, తనకు ఆబొమ్మ కావలెనని, వాళ్ళ అమ్మను వేధించెను. తనప్రాణముతో సమానముగా జూచుకొనుచు, పూజించే ఆప్రతిమను, సాధువు వారికిచ్చుటకు సమ్మతింపలేదు. ఆసాధువుకు

శ్రీకృష్ణపరమాత్మ కలలో కనపడి ఆప్రతిమను మీరాబాయికి యివ్వవలసినదిగా చెప్పెను

కలలో స్వామికనపడి, తనకు చెప్పినవిధముగ, సాధువు మీరాబాయి గారింటికి వెళ్లి ఆ ప్రతిమను ఆమెకిచ్చెను. ఆనాటినుండి మీరాబాయి ఆమూర్తిని వదలకుండ, ప్రతినిముషము, ఆప్రతిమను చూచుకొనుచు, ఆనందముతో పొంగిపోయేది. అప్పటికి ఆమె వయస్సు అయిదేండ్లు మాత్రమే.

ఒకరోజున వారి ప్రక్కయింట్లో పెళ్ళి అవుతుంటేచూచి మీరాబాయి తనను ఎవరికిచ్చి పెళ్ళిచేస్తారని వాళ్ళ అమ్మను అమాయికముగ అడిగెను. అమెనవ్వుతు తనకూతురి చేతులోనున్న బొమ్మను చూపించి "ఆతనే నీభర్త" అని చెప్పిందట. అనాటినుండి మీరాబాయి, గిరిధర గోపాలుడె తన భర్తయని నిర్ధారణ జేసుకొనెను. ఆబాలగోపాలుని కీర్తిస్తూ ఆడటము-పాడటము. ఆమెకు బాల్యమునుండి అలవాటయింది. ఆ బాలగోపాలుడె నా భర్తయని నాట్యము చేస్తుంటే, రాజభవనములోని పెద్దవాళ్ళు, ఆమెను మందలించుచుండెడివారు. బయటివాళ్లు ఎగతాళీ చేస్తుండేవాళ్లు. ఎవరేమన్నను ప్రేమావేశంతో భక్తిపరవశములో అవన్నియు ఏమియు పట్టించుకొనేది కాదు. ఒకరోజున తాను ప్రేమించిన గిరిధరగోపాలునితో వివాహమయినట్లు కలరాగా. అ కలను తల్లికి వివరముగ చెప్పెను.

సర్వలోకాధిపతియైన ఆ కృష్ణ పరమాత్మను తన ఆత్మీయునిగా జూచుకొన్న మీరాబాయికి లౌకికజీవితము, అష్టకష్టాలతో గడిచింది. మీరాబాయికి యుక్తవయస్సులోనె షుమారు 18 సంవత్సరములకు మేవాడ్ రాజకుమారుడయిన రాజాభోజ్‌తో వివాహము జరిగెను. అయిదారు సంవత్సరములు మాత్రమే వీరుభయుల దాంపత్య జీవితము గడిపిరి.



భక్త మీరాబాయి

కాలము గడచినకొద్ది ఈమెకు కృష్ణభక్తి అధికమై ఆ పరమాత్మకె అంకితమైపోయెను

ఆమెకు నాలుగయిదు సంవత్సరములకె తల్లి చనిపోయినందున తాతగారింట్లో పెరిగెను. పెళ్లి అయిన ఆరేడు సంవత్సరములకె భర్త మరణించెను. ఆ తరువాత అయిదారేండ్లకు తండ్రి వీరమరణము బొందెను. ఆ పిదప రెండుమూడు సంవత్సరములకె మామగారు మహారాణా మరణించెను. అంతకుముందె అల్లారుముద్దుగ పెంచిన తాతగారు పరమపదించెను. ఆమె శ్రేయోభిలాషులందరు క్రమముగ చనిపోయిరి. బంధువర్గమంతయు దూరమైపోయెను. ఆమె మరుదుల చేతులలో పడరాని బాధలుపడెను. రాజకీయముగగూడ చిన్నచిన్న చిక్కులవల్ల, కలహాలవల్ల మీరాబాయి జీవితము అంధకారబంధుర మయ్యెను. ఎన్ని కష్టములు వచ్చినను ధైర్యముతో నెదుర్కొని జగన్నాథుడయిన ఆ గిరిధర గోపాలునే తన పతిగ భావించి చలించకుండెను. సమస్త కష్టాలనుఆమె పారమార్థికంగనె భావించింది. ఇన్ని కష్టాలు సంభవించటముతన ఆరాధ్యదైవమైన అ గోపాలుని సేవించేందుకు చక్కని అవకాశం లభించిందని సంతోషపడేది.

ఒక పర్యాయము మీరా బృందావనమునకు బోయెను. అక్కడ చైతన్య సంప్రదాయానికి చెందిన జీవగోస్వామియను మహాపురుష డున్నట్లు తెలుసుకొనెను. వారిని చూచేందుకు ఆమె అక్కడికి పోయెను. జీవగోస్వామి తాను స్త్రీలకు దర్శన మీయనని కబురు బంపెను. అప్పుడు మీరా! శ్రీకృష్ణ పరమాత్మగాక మరికొందరు పురుషులు బృందావనములో నుండ రనుటకు, చాలా ఆశ్చర్యపడుచుంటినని సమాధానము చెప్పిపంపెను.

దానితో జీవగోస్వామి శ్రీకృష్ణుని తప్ప అన్యపురుషుని యెరుగని ఆమె నిజభక్తి తెలుసుకొని పాదచారియై ఆమెవద్దకు వెళ్ళి ఆహ్వానించెను.

మీరాబాయికి భక్తి, జ్ఞానం, సంగీతం, సాహిత్యం, వైరాగ్యం సహజముగ లభించిన వరాలు. ఆమె పాడేటప్పుడు ఆమెకు తెలియకుండనె మధురభావనలు గలిగిన పదజాలాలు ఆమె పాటలలో స్పష్టంగా గోచరించేవి. మీరాకు పాండిత్య ప్రకర్ష లేకపోయినను ఆమె పాటలలో తన మనస్సులోని భావాలను విప్పిచెప్పే భాషలో అతిమధురముగా పాడేది. ఆ పాటలు వినేవారికి ఆనందము చెప్పనలవి గాకుండేదని ప్రతీతి. చైతన్య ప్రభువు, వల్లభాచార్యులు, గురునానక్ సర్సీమొహతా మొదలయిన ప్రముఖులు ఈమెకు గురుతుల్యులు. ఈమె రచనలలో కబీరుదాసు, సూరదాసు మొదలయినవారి సరసగాంభీర్య భావములు కలిసిపుంటాయి.

భక్తవత్సలుడు ఆపదుద్ధారకుడు, గోవర్ధనగిరిధారి. ఆమె పిలిస్తే పలుకుతాడన్నట్లుగ, మనతో మాట్లాడినట్లుగనే, ఆ శ్రీకృష్ణపరమాత్మతో మాట్లాడేది. ఆ గోపాలుడు తన ఇంటికివస్తున్నట్లు భావించేది. ఒక్కొక్క పర్యాయము ఆ భగవంతుని పాదారవిందములు తనకు లభ్యమగునాయగ దుఃఖించేది. మరియొక పర్యాయము ఆ శ్రియఃపతిని, తన మనోహరునిని భావించి, ఏకాంతసౌఖ్యము, అనుభవించినట్లుగ, ఎలుగెత్తిపాడుచు, నాట్యమాడేది మీరాకు, ఎక్కడ దేనినిచూచినా: ఆ పరమాత్మ స్వరూపమే కనపడేది. ఒక్కొక్క పర్యాయం, ఆవేదనతో క్రుంగిపోయేది.

మీరాబాయి రచనలు, ఆమెపేరట, మనకీనాడు, (400) నాలుగు వందల పాటలు దొరకుతున్నట్లు తెలియుచున్నది. ఆమె భగవంతుని యెదుట నిలబడి, తన మనస్సులోని భావములను భక్త్యావేశముతో, పలికిన

పలుకులే, మధురగీతములై, ప్రఖ్యాతి చెందియుండెను. ఈమెకు లలిత అనే చెలికత్తె ఉన్నట్లు, ఆమెవల్లనే మీరా రచించినపాటలు మనకు లభించినవని తెలియుచున్నది.

స్వజనులు ఆమెను చాలా బాధలుపెట్టిరి. ఆమెను లౌకికజీవితము లోనికి మరల్చుటకు ఎంతగనో ప్రయత్నించిరి. ఆమె ద్వారకాధీశ్వరుని ఆలయములోనున్నప్పుడు మేవాడ్ యువరాజు ఉదయసింగ్, ఆమెను ఏ విధముగానైనను ఇంటికితీసుకొని రావలసినదిగ కొంతమంది బ్రాహ్మణులను పంపించెను.

ఆ బ్రాహ్మణులు, ఆమె వస్తేనేగాని వీలులేదని గుడివెలుపల భాగములో మొండిపట్టుబట్టి కూర్చుండిరి. అప్పుడు మీరాబాయి వీరి స్వభావములు తెలుసుకొని, గిరిధరుని సెలవైతే, వస్తాననిచెప్పి, మీరాబాయి ఆలయములో ప్రవేశించెను. మర్నాడు ఉదయము తలుపులు తెరచి చూచే సరికి మీరాబాయి కనుపించలేదు. వచ్చిన బ్రాహ్మణులు నిర్ఘాంతపోయి ఇళ్ళకుపోయి జరిగిన సంగతి మేవాడ్ యువరాజుగారికి వివరముగా చెప్పిరి.

మీరా రాజవంశములో జన్మించినను, రాజభోగాలు విడిచిపెట్టి కనిపించి గిరిధరగోపాలుని కోసం సర్వసంగ పరిత్యాగంజేసి, చివరకు ద్వారకాధీశుని ఆలయములో గిరిధరసాయుజ్యాన్ని పొందిన మహాభక్తురాలు.

ఈమె రచనలు (1) అందం (2) అనురాగం (3) ఆవేదన (4) ఆత్మీయత (5) ఆనందం అను అయిదు భాగములుగ నుండెను.

ఈరచనలు భక్తిభావములు గలిగి, శ్రావ్యముగానుండి గోవర్ధన

గిరిధారిని తన మనోనాథునిగా భావించి కీర్తనలు గానముచేసినది. ఆమె గానముచేసిన కీర్తనలలోని భావములు సంగ్రహముగ వ్రాసితిని.

(1) అందం = 4 గీతలు

(2) అనురాగం = 5 గీతలు

(3) ఆవేదన = 6 గీతలు

(4) ఆత్మీయత = 7 గీతలు

(5) ఆనందం = 8 గీతలు

30 గీతలు

# 1 అందం

1–వ గీత:-సమస్తభక్తులు మొదటభగవంతునికొలిచేసి ఆస్వామిపాతిపవిత్ర పాదములను మాత్రమే ఏ మహాపురుషునినైన, ప్రతివారు పాదములకు అభివందనలుచేయుట పాదములకు పూజచేయుట ముఖ్యధర్మము. "నీపాద కమలసేవయు, నీ పాదార్చనముతోడ నెయ్యము" అనిభక్తులు భగవంతుని పవిత్రపాదములకు అర్చనచేయుటకే ప్రాముఖ్యమిచ్చిరి. అందుకనే ప్రహ్లాదుడుగూడ "భగవంతువలగొను పదములు, పదములు. శేషశాయికి మ్రొక్కుశిరము శిరమని" భగవంతుని గొలిచెను. శ్రీమన్నారాయణుని చరణారవిందముల నాశ్రయించియే చిన్నపిల్లలయినను ప్రహ్లాదుడు ధృవుడు భగవంతుని ప్రార్థించి తరించిరి. వామనావతారములో శ్రీహరి తన పాదములను బలిచక్రవర్తి తలమీదపెట్టి సాయుజ్యాన్ని ప్రసాదించెను. మూడులోకాలను మూడుపాదాలతో ఆక్రమించిన, ఆ త్రివిక్రమచరణ, ప్రభావాన్ని పురాణములు చాటిచెప్పుచున్నవి.

త్రేతాయుగములో శ్రీరాముని చరణస్పర్శ గౌతమ ముని శాపానికి గురియైన అహల్యకు ముక్తిని ప్రసాదిస్తుంది. కాళిందిమడుగులో దాగియున్న, భయంకర సర్పముయొక్క విషాన్ని, గర్వాన్ని అణచివేసి, గోవులకు, గోపాలకులకు, భయాన్ని పోగొట్టినది శ్రీకృష్ణపరమాత్మ చరణములేగదా! సర్వలోకాలను తన పవిత్రధారలతో పావనంచేసి చల్లదనాన్నియిచ్చే ఆ గంగామాత పుట్టినది శ్రీహరి చరణములందేగదా! మీరా తామరపువ్వులా విప్పారిన, చక్కని, చల్లని, శ్రీహరిపాదములను తాకినంతనే, తనలోగల, తాపత్రయం రూపుమాసిపోతుందని అనంతభక్తితో. ఆ నందగోపాలుని పాదకమలములే శరణ్యమని ప్రార్థిస్తుంది.

2-వ గీత :— "సర్వేంద్రియాణాం, నయనంప్రధానం" చెప్పినట్లు అన్ని అవయములకన్న కన్నులు అతిముఖ్యములని యుండిరి. కళ్లలేనివానికి ప్రపంచమేలేదు. ప్రయోజనములేని జన్మ. తన నేత్రములతో ఆ దివ్యమంగళ విగ్రహస్వరూపుడైన గిరిధరగోపా దివ్యచరణములు, చక్కదనాన్ని విశాలనేత్రములను, కంఠహారాన్ని, నె పింఛంతో అమర్చిన కిరీటాన్ని, ఘల్లు-ఘల్లుమని గజ్జెలసందడిచేసే గిరిధరుని పాదాలను, తనివితీరచూచి భక్తిపారవశ్యంతో పాడుకుంటు, మూర్తి తనకళ్ళలోనే నిలిచిపోవాలని అనుకుంటుంది. ప్రపంచమ బయటకనిపించే వైభవమంత తన ఆత్మలోనున్న ఆ భగవంతుని లాసమే ముఖ్యమని తలుస్తుంది. ఆరెంటికి మధ్యగల భేదమును తెః కొనుటకు నేత్రములే ముఖ్యమని తలుస్తుంది. కళ్లుతెరిస్తేగదా బ ప్రపంచం కనపడేది? కళ్లుమూసుకుంటే అంతర్యామిలోనున్న ఆభగవం దివ్యమంగళ విగ్రహము కనిపిస్తుంది. బయట వెలుగునుచూచి మ పోయేదానికంటే, అంతరంగములోనున్న ఆ మూర్తినిచూచి ఆః పడుతుంది.

ఆనందం రామలక్షణం. అకర్షించేది కృష్ణలక్షణంగాబట్టి ఏదృ చూస్తే, భక్తులకు భగవంతుడు ఆ రూపములోనే కనిపిస్తాడు. నేత్రములను, కృష్ణుని ఆనందనిలయముగ భావించి, ఆ మూర్తిని కళ్ళలో నిలుపుకొని ఆడుతు, పాడుతు జీవితం గడుపుతుంది.

3-వ గీత :— పరమదయామయుడు, భక్తవత్సలుని మనస్సులోనె ధ్యానించుచు, ఆ మూర్తిని తన కళ్ళలోనే నిలుపుకొన్న పాలసముద్రములో యోగనిద్రలోనుండి జగత్తును మేలుకొలిపె జగ ధుడు సామాన్యుడు కాదని తలుస్తుంది. ఆ స్వామిని తన పాట మేలుకొలుపుటకు ప్రయత్నిస్తుంది. తను ప్రేమించి కొలిచే ప్ర

బాల్యదశలో ఉన్నాడని తెలుస్తుంది. ఆ స్వామి నుద్దేశించి అందరు తలుపులు తెరిచారు. గొల్లభామలు చల్లచేస్తున్నారు. సమస్త దేవతలు నీ దర్శనముకోసము వేచియున్నారు. గొల్లపిల్లలు నీతో ఆడుకునేందుకు వచ్చినారు. నాయనా నీవుగూడ లేచి పిల్లనగ్రోవిని తీసుకొని వాళ్ళతో వెళ్ళు. నా కన్నతండ్రివి కదూ! అని చిన్నపిల్లవానిని నిద్రలేపినట్లు లేపుతుంది. తన అంతరంగంలోనున్న ఆ పరమాత్మను మేలుకొలుపుటయే ఈ గీతలోని భావము.

<u>4-వ గీత</u> :— సహజంగ నిర్మలమైన చల్లని నీటితో స్నానం చేస్తే తప్పక శరీరతాపం తగ్గుతుంది, గంగా, యమునా నదులలో గల నీరు చల్లగానుండి ఆ చల్లదనానికి శరీరములోని తాపం శాంతిస్తుందని భావిస్తుంది. యమునా నదీతీరములో మురళీవాయిస్తు గోవిందుడు పాడే పాటలు నా మనస్సుకు హాయిని కలిగిస్తాయి. మురళీధరుడయిన గోవిందుని నామస్మరణ ఎక్కడ జరిగితే సమస్త నదులు అక్కడికే వస్తాయని సూరదాసు చెప్పినది నిజమేనని తెలుస్తుంది. ఆ గిరిధర గోపాలుని వర్ణించుకొంటు ఆ గోపాలుని దివ్యచరణ సన్నిధిలో తల వంచి నమస్కరిస్తూ సుఖానందం అనుభవిస్తుంది మీరా :

# 2. అనురాగం

1-వ గీత :— అందంతో ఆ జగన్మోహనాకారుని దివ్య సుందరాన్ని ఆనందంతో చూచి తృప్తిపడక అనురాగంతో ఆ పరమాత్మను పిలుస్తూ తనలో చేర్చుకొనవలసినదిగ ప్రార్థిస్తుంది. చిన్నతనమునుండి చెలికాడుగా భావించింది. నెమలి పింఛం, కిరీటం ధరించి గోవర్ధనగిరి నెత్తి గోపాలకులను కాపాడిన గోపాలుడే నా భర్త యని స్పష్టంగా చెబుతుంది, తన భర్తతో కొద్దిరోజులు మాత్రమె శారీరక సంబంధము కలిగినప్పటికిని అ గోపాలుడే తన ప్రియుడుగాను, భర్తగాను భావిస్తుంది. ఆమె భర్త ఆమెకొక ఆలయంగూడ కట్టించిపెట్టాడు. అదే దేవాలయములో మీరా భక్తిగీతములు శ్రావ్యంగా పాడుతుంటె చాలామంది భక్తులు సాధులు, సన్యాసులు ఆ కీర్తనలువింటూ కాలక్షేపం చేసేవారు. భక్తి పారవశ్యంతో ఆమె ఆ దేవాలయంలో చిందులుత్రొక్కుచు పాడుతుంటే, అత్తమామలకు నచ్చేదికాదు. ఆమెమరది మహారాణా విక్రమజిత్‌సింగ్ నానాబాధలుపెట్టెను. ఆమె మనస్సు మార్చవలెనని ప్రయత్నించవచ్చిన వారుగూడ ఆమె ధోరణిలోనేబడి ఆమెకు అనుచరులైరి. కులమర్యాదలను గూడ లెక్కచేయలేదు. భగవంతుని సేవించుటకు భక్తియే ప్రధానముగాని కులగౌరవములతో పనిలేదని భావించెను. గోపికల మధురభక్తిని, ఆదర్శంగా బెట్టుకుంటుంది. ప్రేమను వృద్ధిపరచేది ప్రియుని విరహమే గాని, ప్రియుని సమాగమముగాదని నిశ్చయించుకుంటుంది. భక్తి ఆవేశములోనున్న భక్తసమాజాన్నిచూచి ఆనందపడుతుంది. ఆమెకు ప్రపంచంమీద విరక్తి, భగవంతునిమీద ఆసక్తి పెరగసాగింది. ఈ సమయంలో తన్ను రక్షించి కాపాడుమని తన ఆరాధ్యదైవమైన నంద గోపాలుని ప్రార్థిస్తుంది.

2-వ గీత :— గిరిధరగోపాలుని భర్తగా భావించిన మీరా! ఆ స్వామి ఇంటికి వెళ్ళి ఎలా ప్రవర్తించిన బాగుండునో యని ఊహించుకొంటుంది. అన్నవస్త్రాలమీద, ఐహిక సుఖములమీద ఆపేక్షవదులుకుంటుంది. నా స్వామి పట్టువస్త్రాలేమీ యివ్వవలసిన పని లేదు. ఎలాంటి వస్త్రాలు యిచ్చినా వాటినే పట్టుపీతాంబరములుగ భావించి కట్టుకుంటాను. ఏలాంటి తిండిపెట్టినా అవియే షడ్రసోపేత ముగ భావించి భోజనము చేస్తాను. ఏ పని చెయ్యమంటె ఆ పనిని శిరసావహించి చేస్తాను. ఎక్కడ కూర్చోమంటె అక్కడనే కూర్చుంటాను. జన్మ జన్మాంతరాలవరకు నేను పూర్తిగ ఆయన స్వాధీనమై పోతాను. ఆయన యిష్టమే నా యిష్టము, ఆయనే నా సర్వస్వం. ఆ దివ్యమంగళ విగ్రహంయొక్క రూపలావణ్యం తనివితీర చూస్తూ తన్నుతాను మరచిపోయి సర్వము ఆ భగవంతుడే యని భావించి కీర్తిస్తుంది.

3-వ గీత :— బయటి ప్రపంచానికి ఆ ప్రేమ లౌకికంగానే కనిపించినా ఆమె తన్నుతాను భగవంతునికి సమర్పణ చేస్తుంది. ఆ గోపాలుని అసలు రూపము చూడాలనే అదుర్దా ఆసక్తితో ఏమేమో పాడుకుంటుంది. చివరకు ఆ పరమాత్మ ఎక్కడో లేదనియు, తన హృదయములోనే ఉన్నాడని తెలుసుకొంటుంది. నేను నా ప్రియుని వెదుకుటకు మరియొక చోటికి పోనవసరము లేదు. నే నెక్కడుంటే నా ప్రియుడు అక్కడనే ఉంటాడు. సూర్యచంద్రులు నశించినా! ఛాయాకాశాలంతరించినా! గాలి కనిపించకపోయినా! నీరు ఇంకి పోయినా నా ప్రియుడు మాత్రము నశించడు. భగవత్సేవయందు పారమార్థిక దృష్టితో ఆసక్తిగలిగినప్పుడె భక్తులకు ముక్తి కలుగునని విశ్వసిస్తుంది. తనకు గల సమస్త సందేహాలను నశింపజేసిన మంచి గురువు లభించినాడని తలుస్తుంది. మీరాకు పూర్తిగ భగవంతునిమీద

గురి కుదిరింది. ఆ పరమాత్మ నివసించే స్థలమే తన గమ్యస్థానంగా భావించింది. ఆ స్థానానికి చేరుటయే పరమావధియని నిశ్చయించు కుంటుంది.

4—వ గీత :— ఆ శ్రీమన్నారాయణుడే తన మనోరథుడై తన భర్తగా భావించినందులకు అమితానందముతో వళ్ళుతెలియకుండ పాటలు పాడుతు నృత్యం చేస్తుంది. తాను పూర్తిగ ఆయనకు దాసి అయిపో యింది. భక్తిపరవశురాలై ఆమె పాడుతు, చిందులు త్రొక్కుతుంటె బంధువులు ప్రజలందరు ఆమెకు పిచ్చిపట్టిందని తలుస్తారు. కుల మర్యాదలు పాటించకుండ వంశమునకు అప్రతిష్టపాలు తెచ్చినదని రాణా మీరాకు విషం పంపుతాడు. శ్రీమన్నారాయణుని సంకీర్తనముతో బాటు ఆ విషం అమృతంగా మారుతుంది. ఆమె మనస్సు మరల్చుటకు ఎన్ని ప్రయత్నములు జేసినను ఫలించనందున రాణా ఒక పర్యాయము పాముల బుట్టను పంపిస్తాడు. అవి పూలమాలలుగా మారెను. ఈ కష్టాల నెదుర్కొనుటకు ఆ గోపాలునిమీద భక్తి తగ్గకపోగా మరింత హెచ్చా యెను.

5—వ గీత :— మీరా ఎన్ని కష్టము లొచ్చినను ఆ గిరిధరుని గురించి పాడటము నృత్యము చేయటము మానలేదు. ఆయన ప్రేమ సంపాదించి మెప్పు బడయుటకు ఎక్కువగా ప్రయత్నించేది. తానే ప్రియుడు, ప్రియుడే తాను అని భావించి ఆ ప్రియునిమీద గల ఆసక్తిచే ప్రతిపని చేసేది. అనురాగమె ఆ పరమాత్మను జూచుటకు ముఖ్య మార్గమని భావించి, ఏమిచేసినా సర్వాంతర్యామియైన ఆ శ్రీకృష్ణపరమాత్మ యని తలచి ఆయనలో లీనమైపోయేది.

# 3. ఆవేదన

1-వ గీతము :— శ్రీమన్నారాయణుడు తన అంతరాత్మలోనే ఉన్నాడని భావించిన మీరా! మొదట ఆమూర్తి స్వరూపాన్ని ఆపాదమస్తకముచూచి అందముగనే భావించింది. తరువాత అనురాగంతో కొలిచింది. ఆరెండు మార్గములలోను ఫలితము ఎక్కువగా ఆశించక, తృప్తిపడక ఆవేదనతో తన ప్రియుడైన గోవిందుని ప్రార్థిస్తుంది.

పరమాత్మయొక్క అందానికి మురిసిన మీరా! తన అనురాగాన్ని ఆగోపాలునికి తెలుపుటకు ప్రయత్నిస్తుంది. ఎంతసేవించి, ప్రార్థించినను, తనమొర ఆగోపాలుని చెవినబడనట్లుగ తెలుసుకుంటుంది. ఆమె ఏకాగ్రతతో తనచూపులు. ఆమూర్తియందే నిలిపి, తనను ఏనాటికైన కనికరించకపోతాడా యని, గట్టిగానమ్మింది. ఆశలుమాత్రము వదులుకోలేదు. తనను తప్పించుకొని తిరుగుతున్న ఆ నందగోపాలుని ఎలాగయిన కనికరించమని, ఒంటికాలిమీద నిలబడి, నిద్రాహారాలుమాని ప్రార్థిస్తుంది. ప్రాణాలుపోయినా సరే! తన అనురాగమూర్తియైన ఆ శ్రీకృష్ణపరమాత్మ అ ను రా గ ం కొరకే ఆరాటపడుతుంది. తన జీవితములో ఆ హరి ఒక్కసారి తనవైపుచూస్తే చాలు, తన జన్మ తరిస్తుందని ఆవేదనతో ప్రార్థిస్తుంది.

2-వ గీతము :— భక్తిమార్గము అత్యంత కష్టమైనదైనప్పటికి ఆ భక్తిమార్గమే, భగవత్సాన్నిధ్యానికి చేరే ముఖ్యమార్గమని తెలుసుకుంటుంది. ఆత్మసంయోగమే-యోగమని భావిస్తుంది. భగవంతుని

కలుసుకొనుటకు ఏమిచెయ్యమంటే అది చేస్తాననియు, చివరకు ప్రాణా లయినా అర్పిస్తాననియు ప్రార్థిస్తుంది. సుగంధద్రవ్యాలతో చితిపేరుస్తాను. నీచేతులతో చిచ్చురగిలిస్తే నాశరీరం నశిస్తుంది. మిగిలినబూడిద నీవు ధరిస్తే నాజన్మ తరిస్తుంది. భస్మరూపములోనయినా సరే! నీకునేను సేవ చేయగలుగుతాము. నన్ను తరింపచేయకుండ, వెళ్ళవద్దని ఆరాటంతో, ఆవేశంతో, ఆవేదనతో, తన ఆరాధ్యదైవమైన గిరిధరుని సాన్నిధ్యాన్ని పొందవలయునని పరితపిస్తుంది.

<u>3-వ గీతము</u> :— పగలనక, రాత్రియనక, తిండిలేక-నిద్రలేక- తన అంతరాత్మలోనున్న పరమాత్మను చూడవలయుననే ఆవేదనతో తాప త్రయపడుతుంది మీరా! తనుపడే ఆవేదన ఎవరికి చెప్పినా అర్థంగాదని తెలుసుకుంటుంది. తన మనస్సులోనే వేధిచడం న్యాయంగాదని, ఆ భగవంతునితో మొరపెట్టుకుంటుంది. దుఃఖిస్తుంది. తన అంతర్యామిలో నున్న, ఆగోపాలున్ని చూస్తేనేగాని తనమనస్సు శాంతించదని, బాధ పడుతుంది. అంతర్యామి స్వరూపములోనున్న నాస్వామి గొప్పతనము చెప్పనలవిగాదు. పరమాత్మ—జీవాత్మకు దగ్గరలో వుంటున్నట్లుగనే భక్తులు భావిస్తారు. ఆత్మజ్ఞానం చాలాగొప్పదని పరమభక్తుల విశ్వాసము. ఈ విశ్వాసముతోనే, తాపత్రయపడుచూ. ఆ భగవంతునిచూచుటకు ఆరాట పడుతుంది.

<u>4-వ గీతము</u> :— సర్వాంతర్యామియైన. ఆ శ్రీకృష్ణపరమాత్మను వివాహముజేసుకొని, తనభర్తగా తలచటమే ఆమె విరహవేదనకు ముఖ్య కారణము. విరహవేదనతో, విలపించిపోతున్న మీరాబాధలు, ఎవ్వరికి అర్థముగావటములేదు. ఆబాధ ఎవ్వరికి అర్థమయ్యేదిగాదు. ఎవ్వరు తీర్చ లేరు. లౌకికబాధలుగూడ అనుభవించినవారికే అర్థమగునుగాని.

అనుభవింపనివారికి ఏమితెలుస్తాయి. అందుకనే, దరిద్రం తలనొప్పి, అనుభవించినవారికే తెలుస్తుందని అనుభవజ్ఞులు చెపుతారు. రోగిబాధ శస్త్రవైద్యముజేసే వైద్యునికెట్లు తెలుస్తుంది. రత్నాలవిలువ దానిలో అనుభవజ్ఞులకే తెలుస్తుంది. తెలియనివాడు ఏవోరాళ్ళని తలుస్తాడు. అందుబాటులోలేక, తీర్చనలవిగాని అసాధ్యప్రేమను సాధించుటకు, మీరాబాయి పడేబాధలు, చెప్పనలవిగాకున్నవి.

తను నమ్మిన ఆ గిరిధరగోపాలుడే ఆమెబాధలు తీర్చి, శాంతి పరచవలెనేగాని మానవులకు సాధ్యముగాదని తలచి, ఆవేదనతోగూడిన బాధతో అడవులపాలవుతుంది.

5-వ గీతము :— పెద్దలు ప్రేమలో, రెండురకములున్నట్లు చెప్పిరి. లౌకికప్రేమ. పారలౌకికప్రేమ. తనుదలచిన ప్రియుని కలుసుకోగానే వివాహం మాయమై సంతోషముతో కాలముగడిపే ప్రేమ లౌకిక ప్రేమ. తాత్కాలికమని భావిస్తుంది. పారలౌకికప్రేమ. అనుభవజ్ఞులైన వారు మాత్రమే తెలుసుకోగలుగుతారు. రెండింటికి ఆనందమే ముఖ్యమైనప్పటికిని, పారలౌకికప్రేమలో శాశ్వతానందాన్ని అనుభవిస్తారు. మీర తనబాధలన్నితొలగి తన ఆరాధ్యదైవమైన గోపాలునితో కలిసి ఆనందంతో కాలంగడుపుటకు మంచిరోజులు వస్తాయని వాపోతుంది. ప్రపంచమంతా హాయిగా, నిద్రించేసమయంలో ఆకాశముమీద నక్షత్రములను, లెక్కపెడుతు, ఆ పరమాత్మప్రేమకు ఎప్పుడు నోచుకుంటానా యని మీరాబాయి దుఃఖిస్తుంది.

6-వ గీతము :— గోవర్ధనగిరిధారియైన గోపాలుడు చాల మంచివాడనియు తప్పక ఆదరించి, తనవద్దకు తీసుకొనిపోతాడని ప్రేమిం

చింది. నమ్మంది తనఆశలన్నీ నిరాశలైనాయి. ఆ పరమాత్మ ఈమెను విరహబాధకు గురిచేసినాడేగాని, దర్శనమియలేదు. వేటగాడికి వలలోపడ జింకబాధ ఎట్లా తెలుస్తుంది? నీటిలోనుండి బయటపడిన చేపబాధ నీరు తెలుసుకొనగలదా? కమలాన్నిచూసి మురిసిపోయే, భ్రమరంయొక్క మురిపం, కమలానికి ఏమితెలుసు? దీపకాంతినిచూచి ఆదీపములోబడి ప్రాణాలు పోగొట్టుకొనే పురుగుబాధ దీపానికితెలుసా? అని అనేకవిధములుగ తలపోస్తుంది మీరా తనబాధను. ఆగోపాలుడు తెలుసుకోలేనట్లు బాధతో దుఃఖించి. అతనిని వెదుక్కుంటు బయలుదేరింది.

# 4. ఆత్మీయత

1-వ గీతము :— మీరా తన ఆరాధ్యదైవమైన గోపాలుని అందంతో జూచింది. అనురాగంతో ప్రార్థించింది. ఆవేదనతో ఆ దివ్య సుందరమూర్తిని తన అంతరాత్మలో నిలుపుకుంది. ఆ గిరిధరుని తన వానినిగా జేసుకొనవలయునని నానాయాతన పడుతుంది. అనేకవిధములుగ ప్రార్థిస్తుంది. ఏమార్గమువల్లను ఫలితమును సాధించలేక తన మనోహరుడైన ఆగోపాలుని నిష్ఠూరంగా మాట్లాడుతుంది. బెదరించి లాభములేదని ఆత్మీయునిగా బ్రతిమాలుకుంటుంది. నేను నాభక్తుల్లో ఉంటాను. నా భక్తులు నాలోఉంటారు. అనేగీతావాక్యం గుర్తుకు తెచ్చుకుంటుంది, తన్ను ప్రేమించిన ప్రియుడు ఎన్నాళ్లుజూచినా, ఎన్నివిధముల ప్రార్థించినా, తనకు కబురుపంపుతాడేమోనని ఎదురుజూచింది. అయోమయస్థితిలో పడింది. ఏమియుతోచక చివరకు నీవు నావాడివి. నేను నీదానను. అని ప్రాధేయ పడుతుంది.

2-వ గీతము :— మీరా ఎలాగయినా తనప్రియుడైన గోపాలుడ తన ఇటింకిరావలయునని కోరుతుంది. నాసర్వస్వము నీకు అర్పిస్తాను. ఒక్కనిమిషముగూడ కాలము వృధాచేయక నీభజనచేస్తాను. నీవా సకల గుణసంపన్నుడవు. నేను ఏ గుణములేనిదానను. నిన్నుజూడని కన్నులు కన్నులుకావు ప్రభూ! నాకుగల సర్వసంపద నీకు అర్పిస్తాను. అని తన మనోహరుని జూచుటకు ఆరాటంతో ప్రార్థిస్తుంది. భక్తులు ఎప్పుడు తమే తక్కువనియు, తమకంటే తక్కువవారు లేరనియు, ఆస్వామికి దాసాన దాసులమనియు, భగవంతునికంటే ఎవ్వరు గొప్పకాదనియు, చెప్పుకుంటారు నేను నీదాసిని, దాస్యముజేసియే నీదరికి చేరవలయునని ప్రార్థిస్తుంది.

3-వ గీతము :— ప్రియురాలిగా గాకపోయినను నీకు సపర్యలు చేయుటకు పనిమనిషిగా తీసుకొనుము. నీ పనులు చేసేటప్పుడయినను నిన్ను తనివితీరాజూచి తృప్తిపడతాను, నీ దర్శనభాగ్యమె నాకు కావలసినది. నీ సంకీర్తన చేయుతమె నా ముఖ్య కర్తవ్యము. నీ అనురాగం సంపాదిస్తే, అవే నాకుఇచ్చే బహుమతులు. నీ దివ్యసుందర విగ్రహాన్ని తనివితీర జూచినగాని నాజన్మ తరించదు. నీవు ఎక్కడఉంటే అక్కడే సమస్తము ఉంటుంది. ఎవరు ఏరూపములో ప్రార్థిస్తే ఆరూపములో దర్శనమిస్తావు. నీవు సంచరించేభూమి సస్యశ్యామలంగానుండి, పుణ్యభూమిగా మారుతుంది ప్రభూ! నీసాన్నిధ్యముతప్ప నాకేమియు కోరికలులేవు. నీదరికి చేర్చుకోమని ప్రార్థిస్తుంది.

4-వ గీతము :— తనువిన్నవించుకొనే ప్రార్థనలు, తనప్రియుడు వింటున్నాడా? లేడా? యని అనుమానపడుతుంది. ప్రభూ! అజామీళుని, గజరాజును, రక్షించావుగదా; కుబ్జకు ఆలింగనసౌఖ్యమిచ్చి సుందరిగ రూపొందించినావు. శబరికి దర్శనమిచ్చి తరింపజేసితివిగదా! ఎంతోమంది ఆర్తులను జిజ్ఞాసులను, రక్షించికాపాడావు. నాలాంటివాళ్ళను రక్షించుటకు నీకుధర్మము గదాస్వామీ! నేనునిన్ను ఆశ్రయించినాను. నన్నురక్షించి తీరాలని మొరబెటుకుంటుంది.

5-వ గీతము :— రాజకుటుంబములో జన్మించినా! మీరాజీవిత సుఖం కొద్దికాలమే జరిగింది. మిగతా జీవితమంత నానాబాధలు అనుభవించింది. తనవారనుకున్న బంధువులంతా ఆమెకు ద్రోహం తలపెట్టారు. ఆమెజీవితములో కలిగినవిరక్తే పరమాత్మ యందాసక్తిగలిగి, పరమార్థ చింతనకు దారిజూపింది. చుట్టాలు, ఆప్తజనులు ఎవరిస్వార్థం వాళ్ళు జూసుకుంటారని గ్రహిస్తుంది. తల్లి-తండ్రి-ఆస్తి-బంధువులు-గృహం-ఏ విస్థిరం,గానని నిరారణ జేసుకుంటుంది.

భగవంతుని ఆత్మసాక్షాత్కారం జేసుకొనవలయునన్న ఎవరికివారె తరించుటకు ఉపాయం ఆలోచించుకొనవలయునని తెలుసుకుంటుంది. ఆ పరమాత్మను ప్రేమించుటయే భక్తి. దయామయుడయిన పరమాత్మా! ఆపద్బాంధవా ! అనాథరక్షా ! సంసార సముద్రములో నేను మునిగి పోవుచున్నాను. నాకు బంధువులు, అక్కచెల్లెళ్ళు, సహోదరులు ఎవ్వరు లేరు. నీవు దయచూపితే చాలు. నన్ను ఉద్ధరించగలవాడవి నీవే ! అందుకనే నా వాళ్ళందరను, నా సర్వస్వమును వదులుకొని నీ చరణ సన్నిధికి చేరదలచి, నిస్వార్థసేవతో నీ చరణములు నమ్ముకొని ప్రార్థిస్తున్నాను. రక్షించి కాపాడుమని పరిపరివిధముల వేడుకుంటుంది. దీనినే శ ర ణా గ తి అంటారు. "అన్యథా శరణం నాస్తి-త్వమేవ శరణంమమ" అన్న భావము గలిగినప్పుడె ఆ దయామయుడయిన ప్రభువు కరుణిస్తాడు.

<u>6-వ గీతము</u> :— మీరా తన మనోహరుడు ఇంత ప్రార్థించినా వస్తాడో, రాడో యని ఆవేదనపడుతుంది. ఎందుకు రాడులేయని ఆశ పడుతుంది. ఆ పరంధాముడే వస్తాడో లేక తను వస్తున్నట్లుగా మరెవ్వరిచేతనైన కబురుచేస్తాడేమో యని ఊహిస్తుంది. ఆరాటపడు తుంది. ఆనందం, ఆందోళనలతో కూడిన ఆలోచనలవల్ల కళ్ళలో నీళ్ళుపొంగి పొరలిపోతున్నాయి. పోనీ ఆయన ఉన్నచోటికే పోదామని తలిస్తే ఎక్కడ ఉంటాడని పోయేది ? అంతుచిక్కడములేదే ? అందువలన తన ప్రియుడు వచ్చేవరకు కాచుకొని ఉండడమే నా ధర్మం. నేను వారి దాసిని గనుక ప్రభువు చెప్పుచేతుల్లో మెలగుటయే నా ముఖ్య కర్తవ్యము. ఇన్ని ఆలోచనలు చేసి ఇంత ఆవేదనపడినా ! తన ప్రియుడు తనవద్దకు వస్తాడని చెప్పింది ఎవ్వరోకాదు. తన అంత రాత్మలోనున్న భావనచేతనే తనకు ఆ నమ్మకం కలిగించుచున్నది.

ఏకాగ్రతతో ఆ పరమాత్మయందు మనసు నిలిపి నిర్మలమైన మనస్సు గల భక్తులకు ముందుజరగబోయే సంగతి వారే గ్రహించగలుగుతారు. మహ ఋష్యాదులు భవిష్యత్ చెప్పుటలో గల గొప్పతనమిదియే. మీరా ఆ భావనతోనే తన ప్రియుడయిన నందగోపాలుడు తప్పక తనవద్దకు వస్తాడని ధైర్యముతో నున్నది.

7–వ గీతము :— తన చెలికత్తెలతో రాజభవనం పైనుండి తన పతి వస్తున్నట్లు చూస్తుంది. తన ప్రియుని అడుగుల చప్పుడవుతున్నట్లు భావిస్తుంది. తన భావనలు యధార్థములే. తప్పక ఫలించేటట్లున్నవని విశ్వసిస్తుంది. ఆమె భావనలకు అనుకూలంగా ప్రకృతిలోగూడ మార్పులు సంభవించుట గమనించి సంతోషపడుతుంది. కప్పలు బెకబెక లాడటము, నెమలి పింఛములు విప్పి ఆడటము కోకిలలు పంచమ స్వరముతో శ్రావ్యముగా పాడటము, ఎటుజూచినను వర్షములు జోరుగ కురియుటము, మబ్బులు చీల్చుకొని మెఱుపులు రావటము మొదలగు ప్రకృతి పరిస్థితులలో ప్రియుని విరహం తట్టుకొనలేని స్థితిలోనుండి, తనను ప్రభువుతో తొందరగా చేపట్టవలసినదిగ ప్రార్థిస్తుంది. స్వర్గానికి భూమికి గల అపూర్వ అనుబంధాన్ని మీరా పాటలలో, మాటలలో వర్ణిస్తుంది. ఐహికంగ గాని, ఆముష్మికంగ గాని, ప్రేమచేతనె ఎటువంటి పనినైన ఫలింపజేసుకోవచ్చునని దృఢవిశ్వాసముతోనే మీరా శ్రీనాధుని తన దరికి చేర్చుకోమని వేడుకుంటుంది.

# 5. ఆనందం

1-వ గీతము :— మీరా తనప్రియుడు ఆత్మీయుడు అయిన శ్రీమన్నారాయణునియొక్క అందాన్ని అపాదమస్తకము తనివితీరచూచి అనురాగముతో కొలిచి ఆమూర్తిని ఎంతకాలము ప్రార్థించినను తనవానినిగా జేసుకొనలేకపోవటముతో ఆవేదనపడి, నిరాశచెందింది. తుదకు తన అంతరాత్మలోనే ఉన్నాడని తెలుసుకొని తన ఆత్మీయుడుగ భావించి సర్వముమరచి ఆయనను పొందవలయుననే ఆశతో ఆనందపడుతుంది.

మీరా తనఅంతర్యామిలో ఊహించిన శ్రీనాథుడు రాధా-మాధవులుగ, తనదరికి చేరినట్లుతలుస్తుంది. వారిద్దరిలో రాధఎవరో? మాధవుడెవరో? గుర్తుపట్టలేకపోతున్నది. ఆ శ్రీకృష్ణపరమాత్మ ఎఱ్ఱనితలపాగా, పచ్చని పంచె, మెడలో పూలతోకట్టిన దండలు, తలమీద కిరీటం, చెవులకు మకర కుండలాలతోను, రాధ పసుపుపచ్చనిచీరె, పట్టుపావడ, మొదలగు సమలంకారములు ధరించి తనముందున్నట్లు తలుస్తుంది. రాధ తనస్వామియైన శ్రీకృష్ణపరమాత్మ ఎదుటికివచ్చి, తన మధురవేదనను విన్నవించుకొన్న ఊహిస్తుంది. ఆ సన్నివేశమును తలచుకొని, మీరా ధైర్యంతెచ్చుకొని ఆ గిరిధరుని చరణసన్నిధికి పోతుంది. రాధామాధవులు, మీరామాధవుల మారిపోతారు. మామూలుగ లౌకిక ప్రేమానురాగంలో, తనప్రియ హృదయములో మరొకరికి స్థానంవుండకూడదు. అధ్యాత్మికప్రేమ తన ఆరాధ్యదైవమైన, పరమాత్మ హృదయములో, ఎంతమందికైనా స్థానముండవచ్చునని తలుస్తుంది. ఆమెకు ప్రపంచమంతా స్త్రీమయముగానే తోస్తుంది. ఈ ప్రపంచములో మాధవుడొక్కడే పురుషుడనియు. అతనిని ప్రేమించేవాళ్ళందరు స్త్రీలుగనే భావిస్తుంది. అన్యోన్యానురాగంతో

నున్న భార్యాభర్తల మధ్యవుండే ప్రేమ మధురాతి మధురమైనదని నిశ్చయించుకుంటుంది.

2-వ గీతము :— శ్యామసుందరాంగుడైన తన మనోహరుడు తన ఇంటికివచ్చాడని తలుస్తుంది. మనస్సు కుదుటపరచుకుంటుంది. పంచప్రాణాలు లేచివచ్చినట్లు భావిస్తుంది. ఆమెలో ఏదో క్రొత్తమార్పు వచ్చినట్లుగ కనపడుతుంది. శబ్ద-స్పర్శ-రూప-రస-గందాదులకు (పంచ జ్ఞానేంద్రియాలు) ఆశ్రయమిచ్చే తనశరీరం ఆనందంతో తన మూర్తి యొక్క స్పర్శసోకగనే తనలోగల పంచజ్ఞానేంద్రియాల దుఃఖం అంతరించి తనకోరిక తీరిందని ఆనందపడుతుంది. మీరాచూచిన తన ఆరాధ్య దైవం, సమస్త సుఖసంపదలకు, నిలయమనియు ఆ ప్రభువుతోచేరి ఆనందించటమే, ఆనందంగా భావించుకుంటుంది.

3-వ గీతము :— ఉత్తర భారతదేశములో హోలీపండుగ చాలా వేడుకగ జరుపుకుంటారు. ఈపండుగ ఫాల్గుణపౌర్ణమినాడు వస్తుంది. పూర్ణిమనాటిరాత్రి హోలిమంటలుపెట్టి హోలీదహనంచేస్తారు. మరునాడు ఉదయం మధ్యాహ్నంవరకు రకరకాలరంగులు, నీళ్ళలోకలిపి, ఆరంగుల నీళ్ళను బంధువులలో వరుసగల యువతీయువకులు, ప్రేయసీప్రియులు ఒకరిమీదఒకరు చల్లుకుంటు ఈ ఉత్సవములో పాల్గొంటారు. సరస సల్లాపాలతో కాలం గడుపుకుంటారు, మధ్యాహ్నం రంగులుపోయేదాకా శుభ్రంగా స్నానంచేసి, తియ్యనిపదార్థాలతో భోజనంచేస్తారు. దీనినే వసంతోత్సవమని చెప్పుకుంటారు. తనప్రియుడైన గిరిధారి రాధాసమేతుడై విచ్చేసి. ఈపండుగలో పాల్గొని ఆనందాన్ని అందరికి, పంచిపెట్టుతున్నాడని భావించుకుంటు మీరా మహదానందపడుతుంది.

4-వ గీతము :— మీరా చిన్నతనములో నుండగ తన తల్లి ఆ

గిరిధరుని బొమ్మె నీకు భర్త అవుతాడని చెప్పింది. ఒకనాడు అదే విధముగ గోపాలునితో తనకు వివాహమయినట్లు తన ఒంటినిండ పసువు గుర్తు లున్నట్లు స్నానం చేసినందువల్ల తన శరీరం ఇంకా తడిగానున్నట్లు అనేకమంది ప్రజలు తన వివాహానికి వచ్చినట్లు కల వచ్చిందని తన తల్లితో చెప్పుతుంది. నీవు నాకు చిన్నతనములో చెప్పిన విధముగనె నిజముగ ఆ గోపాలుడే నాకు భర్త అయినాడమ్మా ! నేను సుమంగళి నయినానమ్మా అని ఎంతో సంతోషంతో చెపుతుంది (గోదాదేవిగూడ తన కల్యాణాన్ని వర్ణించి చెపుతుంది. భక్తులు ఆ పరమాత్మలో లీనమై పోయినప్పుడు వారు అనుభవించే ఆత్మానందము వర్ణింప ఎవరితరముగాదు.

5-వ గీతము :— సమస్త శాస్త్రములు కలియుగములో భగవంతుని నామస్మరణ చేయుట యొక్కటియే తరుణోపాయం అని చెప్పుచున్నవి. సాధువులకు, సన్యాసులకు, కర్మయోగులకు, జ్ఞానసంపన్నులకు, భక్తజనులకు, సర్వులకు నామజపమే అతిముఖ్యమై యున్నది. మీరా రామనామ మహాత్మ్యమును గురించి ఎంతగనో కొనియాడుతుంది. రామనామముయొక్క విలువ ఎవ్వరికి అంతుబట్టేది కాదు. అది రా భక్తులకే తెలియవలెను. ప్రపంచములో సిరిసంపదలు నశించేవే. రా నామము జపించుటకు ఖర్చులేదు. దొంగల భయంలేదు. రామనా సంకీర్తనతోగూడ గిరిధారిని నమ్ముకొని కీర్తిస్తున్నది మీరా. గిరిధర కొలిచే మీరా రామనామ మహిమను కొనియాడుతుంది. "రామన రసపీజైమనువా" యని రామనామ మహిమను జపిస్తుంది. భక్తు రామకృష్ణులు సమానులే యని మీరా నిరూపిస్తుంది.

ఒకే రూపాన్ని ఎన్నిఅద్దములలో ఎటుచూచినను, అదేరూపము కనపడుతుందిగాని స్థలంమారినంత మాత్రమున, అద్దములు వేరువేరుగా నున్నంతమాత్రమున వస్తువుయొక్క అసలురూపము మారదు. ఒకే

పదార్థముయొక్క రుచి ఎవరు భుజించినను పదార్థముయొక్క రుచిమారదు. అదేవిధముగ భగవంతుని ఏరూపములోచూచి కొలిచినను, ఏనామముతో జపించినను. ఆ భగవంతునికి కావలసినది భక్తియే ముఖ్యమని మీరా తెలియచెప్పుతుంది.

6-వ గీతము :— నామానికి రామనామము. లీలలకు కృష్ణ లీలలు, ప్రసిద్ధములు, మీరాబాయి ఏభేదములేకుండ రామనామము జపించి, కృష్ణలీలలను కీర్తించటము శ్రేయస్కరమని భావించినయోగిని, సత్సంగం వల్ల మనస్సులో మంచిఆలోచనలు ఉదయిస్తాయి. సజ్జన సహవాసాన్ని అలవరించుకోమని పెద్దలు బోధిస్తారు. కామ-క్రోధ-లోభ-మోహ-మదము-మాత్సర్యాలు మనస్సులోనున్నంత వరకు భక్తి కుదరదు. వీటికి దూరముగానుండవలెనన్న రామానుగ్రంకావలెను. రామానుగ్రహం ఉంటేనే రామనామంమీద ఆసక్తి కుదురుతుంది. రామనామజపమువల్లనే రామానుగ్రహం లభిస్తుంది. రామానుగ్రహం కోసరము మనలోవున్న శత్రువులను పారద్రోలవలెనని మీరా బోధిస్తుంది.

7-వ గీతము :— పుణ్యాత్ములు మరణించిన తరువాత వెళ్లేదే వైకుంఠము. అక్కడికి వెళ్లినతరువాత తిరిగిరావడమనేది ఉండదు మీరా కళ్ళకు తన ఆరాధ్యదైవమైన గోపాలుడు కనుపించాడు. ఆయన దివ్య మంగళ విగ్రహాన్ని రూపలావణ్యాన్నిచూస్తు అట్లానే ఉండిపోయింది. ఎంతచూచినా తనివితీరటములేదు. ఆయన ఎక్కడికో వెళ్ళినట్లు తెలుసుకుంటుంది. ఇంకోరూపము మీదికి దృష్టిపోవటములేదు.

ఎవరేమి అనుకున్నా ఆమె మనస్సు స్వాధీనములోలేదు. ఆ గిరిధారుని చూడకుండ క్షణంగూడ ఉండలేనని నిశ్చలమనస్సుతో తదేక దృష్టితో ఆమూర్తిని తలచుకుంటుంది.

8 వ గీతము :— ఆకాశానికి భూమికి కనిపించే పదార్థము లన్నియు నశించేవనియు, ఆ పరంధాముని దివ్యచరణారవిందములను మనసార భజించి, సేవించమని తన మనస్సు బోధిస్తున్నది. ఎన్ని తీర్థయాత్రలు జేసినను, ఘోరమయిన వ్రతములు జేసినను, పడరానిపాట్లు బడి ఘోర తపస్సులు జేసినను, ఎప్పుడో ఒకప్పుడు యీ శరీరం నశించి పోవలసిందే. ప్రతి జీవి మరణించవలసిందే, కాషాయ వస్త్రాలు ధరించినంతమాత్రమున సన్యాసిగాడు. ఇల్లు వదలిపెట్టిన ప్రతివాడు వైరాగికాడు. యోగములోని రహస్యము తెలియనివాడు యోగి కాడు.

మోక్షం సాధించేందుకు జ్ఞానయోగ-కర్మయోగ-భక్తియోగము లకు అర్హతలేని సామాన్య జీవులకు సులభమైన మార్గము ప్రపత్తి మార్గము. ఈ మార్గము అత్యంతముఖ్యమైనది. దీనినే శరణాగతి యందురు. శరణాగతియనగా భగవంతునికి అనుకూలముగా మెలగడము. శాస్త్రములలో చెప్పినట్లు నడుచుకొనడము సత్యం అహింస పరోపకారం మొదలగు ధర్మాలకు కట్టుబడివుండటము అతిముఖ్యములై యున్నవి. భగవదనుగ్రహం కావలెనంటే, శ్రీహరి నామస్మరణ—హరిచరణదాస్యం చేసి తరించుటయే ముఖ్యమని సంకల్పించుకుంటుంది. నాకు ఆ గోపాలుడే శరణ్యుడు. నాకు దిక్కెవ్వరులేరు. "నీవేతప్ప నితఃపరంబెరుగ మన్నింపు మని గజేంద్రుడు వేడుకొన్నట్లు వేడుకుంటుంది". అన్యదాశరణం నాస్తి త్వమేవశరణంమమ శ్రీమన్నారాయణ చరణౌశరణం ప్రపద్యే" అనెడి ద్వయమంత్రమే తనకు తరుణోపాయమని తలుస్తుంది. బాహ్యప్రపంచమే మరచిపోయింది. ఆగోవిందుని దివ్యచారణాలనే ఆశ్రయించి తరించి ఆస్వామితో లీనమైంది భక్తమీరా!

శ్రియఃకాంతాయ కల్యాణ నిధయే నిధయేర్థినామ్
శ్రీ వేంకట నివాసాయ శ్రీనివాసాయ మంగళమ్॥

స్వస్తిప్రజాభ్యః, పరిపాలయంతాం,
న్యాయ్యేన మార్గేణ, మహీం–మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం,
లోకాసమస్తా స్సుఖినోభవన్తు.

ధర్మస్య విజయోఽస్తు, అధర్మస్యనాశోఽస్తు
ప్రాణిషు సద్భావనాస్తు, విశ్వస్య కల్యాణమస్తు॥

—: స మా ప్త ము :—